# చట్టం

సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

శనివారం
హైదరాబాద్
01.03.2025

సంపుటి : 15 సంచిక: 172
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV




## మళ్లీ కలిసిన ధోనీ, అశ్విన్

మార్చి 22 నుంచి మే 25 వరకు ఐపీఎల్ మెగా టోర్నీ జరగనుంది. మొత్తం 74 మ్యాచులు 65 రోజులపాటు జరుగుతాయి. ఈడెన్ గార్డెన్స్ వేదికగా తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ -రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడతాయి. ఫైనల్ మ్యాచ్‌కు ఈడెన్ గార్డెన్స్ ఆతిథ్యమివ్వనుంది. సీజన్ ఆరంభానికి దాదాపు20 రోజులే సమయం ఉండటంతో ఆయా ఫ్రాంచైజీలు ప్రాక్టీస్ క్యాంప్ లు ఏర్పాటుచేసి తమ ఆటగాళ్లను రప్పిస్తున్నాయి. చెన్నై సూపర్ కింగ్స్ ప్రాక్టీస్ కూడా మొదలెట్టింది. మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ, రవిచంద్రన్ అశ్విన్ కూడా క్యాంప్ లో చేరారు. అశ్విన్, ధోనీ కలిసి సాధన చేస్తున్న వీడియోను సీఎస్కే సోషల్ మీడియాలో పెట్టింది. సీఎస్కేతోనే ఐపీఎల్ కెరీర్‌ను మొదలుపెట్టిన అశ్విన్ చాలా కాలంపాటు జట్టులో కీలకంగా ఉన్నాడు.



## A2గా హరీశ్ రావు

- తనకు ప్రాణహాని ఉందని పోలీసులకు ఫిర్యాదు చేసిన చక్రధర్ గౌడ్
- రాష్ట్ర ప్రభుత్వం కాపాడాలని వేడుకోలు
- బాచుపల్లి పీఎస్ లో కేసు నమోదు

**చట్టం -హైదరాబాద్:**

బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు పై మరో కేసు నమోదు అయింది. బాచుపల్లి పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. హరీష్ రావు, ఆయన అనుచరులు బెదిరిస్తున్నారని కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఏ 1 గా వంశీ కృష్ణ, ఏ 2 గా హరీష్‌రావు, ఏ3 సంతోష్ కుమార్, ఏ 4గా పరుశురాములు పేర్లు చేర్చారు. బీఎన్ఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసిన బాచుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయి బెయిల్‌పై విడుదల అయిన సమయంలో వంశీకృష్ణ జైలు వద్ద మీడియాతో మాట్లాడారని దర్యాప్తు చేస్తున్న పంజాగుట్ట పోలీసులను విమర్శించడంతోపాటు.. తనపై ప్రతీకారం తీర్చుకుంటామని వంశీకృష్ణ మాట్లాడినట్లు చక్రధర్ గౌడ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. గత ప్రభుత్వానికి అడ్డు తగిలిన వ్యక్తులను ఒక్కొక్కరిగా చంపేసుకుంటూ వస్తున్నారని, వాళ్లకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని ఆ పార్టీ నేత చక్రధర్ గౌడ్ అన్నారు. తనకూ ప్రాణహాని ఉందని తన అంతుచూస్తామంటూ సోషల్ మీడియా వేదికగా బెదిరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజం కోసం కొట్లాడుతున్న గొంతుకలను కాపాడుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. చావు ఏదో ఒకరోజు తప్పదు. కానీ సమాజం కోసం పోరాడి చావడానికి సిద్ధమేనన్నారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా వ్యక్తి స్వేచ్ఛను హరించారని కోర్టు మెట్లెక్కిన మొట్టమొదటి వ్యక్తిని తానేనన్నారు. కేసు వెనక్కి తీసుకోమని కొన్ని శక్తులు తనను వెంటాడుతున్నాయన్నారు. ఈ క్రమంలో తనకు ఏమౌతుందోనని తన కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు.

# దశాబ్దాల కలకు గ్రీన్ సిగ్నల్

## వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టుకు కేంద్రం అనుమతి

- ఎయిర్ పోర్ట్ ఆపరేషన్స్‌కి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు
- ఇప్పటికే భూసేకరణకు రాష్ట్ర సర్కారు రూ.205 కోట్లు విడుదల
- నిజాం కాలంలో మామునూరు నుంచి వాయుదూత్ విమానాల సేవలు
- ఏళ్ల కిందట మూతపడిన ఎయిర్ పోర్టుకు మళ్లీ 'రెక్కలు'



**హైదరాబాద్:**

దాదాపు 32 ఏళ్ల కిందట మూతపడిన మామునూరు విమానాశ్రయానికి మళ్లీ 'రెక్కలు' రానున్నాయి. విమానాశ్రయం అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు మామూనూరు ఎయిర్ పోర్ట్ ఆపరేషన్స్‌కి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు ఇచ్చారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కి.మీ పరిధిలో మరో విమానాశ్రయం ఉండకూడదని గతంలో జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. జీఎంఆర్‌తో ప్రత్యేకంగా చర్చలు జరిపారు. దీంతో మామునూరుకు జీఎంఆర్ అంగీకారం తెలిపింది. జీఎంఆర్ అంగీకారం తెలపడంతో విమానాశ్రయం పనులు చేపట్టేందుకు పౌరవిమానయాన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీని రామ్మోహన్ నాయుడు ఆదేశించారు.

**భూసేకరణకు ఇప్పటికే నిధులు**

ఎయిర్‌పోర్టు విస్తరణకు అవసరమైన 256 ఎకరాల భూ సేకరణకు రూ.205 కోట్లు విడుదల చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే జీవో విడుదల చేసింది. ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సంబంధించి డిజైన్లతో కూడిన డీపీఆర్‌ను సిద్ధం చేయాలని ఎయిర్‌పోర్టు అథారిటీకి రోడ్లు, భవనాల శాఖ లేఖ రాసింది. మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి.మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది. ఇప్పటికే ఎయిర్‌పోర్టు పరిధిలో 696 ఎకరాల భూమి ఉంది. ఆ భూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమిలో కొంత రన్‌వే విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నేవిగేషన్ ఇన్‌స్ట్రుమెంట్ ఇన్‌స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు రోడ్లు, భవనాల శాఖ వెల్లడించింది. నిజాం కాలంలో మామునూరు నుంచి వాయుదూత్ విమానాలు నడిచేవి. భారత్, చైనా యుద్ధ సమయంలో కీలక సేవలందించాయి. దాదాపు 32 ఏళ్ల కిందట మూతపడిన మామునూరు విమానాశ్రయానికి మళ్లీ 'రెక్కలు' రానున్నాయి. అప్పుడప్పుడు శిక్షణ ఎయిర్‌క్రాఫ్ట్‌లు నడుస్తున్న ఈ విమానాశ్రయం నుంచి మళ్లీ విమానం ఎగరనుంది.

**ఏండ్ల కల సాకారం: మంత్రి కోమటిరెడ్డి**

రాష్ట్ర ప్రభుత్వం చొరవతో మామునూరు ఎయిర్‌పోర్టు కల సాకారమైందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి రావడంతో ఎయిర్‌పోర్టు పనులు వేగవంతమవుతాయన్నారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు కేంద్రం అనుమతి తెలపడం పట్ల మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేంద్ర పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

**మోదీకి కృతజ్ఞతలు: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

వరంగల్ వాసుల స్వప్నాన్ని.. ప్రధాని నరేంద్ర మోదీ సాకారం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రగతిని కోరుకుంటున్నదని మరోసారి రుజువైంది. ఎయిర్ పోర్ట్ అభివృద్ధి కోసం ప్రధాని మోదీకి తెలంగాణ సమాజం రుణపడి ఉంటుంది.



## సాదా సీదా ఢిల్లీ దూత

- తొలిసారి రాష్ట్రంలో అడుగుపెట్టిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి
- రైలులో కాచిగూడ రైల్వేస్టేషన్ కు చేరుకున్న మీనాక్షి నటరాజన్.. హంగు ఆర్భాటాలు లేకుండా సింప్లిసిటీతో ఆశ్చర్యపరిచిన లీడర్
- వచ్చీ రాగానే గాంధీ భవన్ లో పార్టీ నేతలతో కీలక భేటీ

**చట్టం, హైదరాబాద్:**

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ తొలిసారి తెలంగాణలో అడుగుపెట్టారు. శుక్రవారం ఉదయం కాచిగూడ రైల్వే స్టేషన్ కు చేరుకున్నారు. ఆమెకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఇతర నాయకులు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. మీనాక్షి నటరాజన్ సింప్లిసిటీ అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆమె సాధారణ రీతిలో హైదరాబాద్ కు వచ్చారు. ఫ్లైట్ లో కాకుండా రైలులో రావడం తన లగేజీ బ్యాగ్ ను తనే మోసుకుంటూ తనకు స్వాగతం పలికేందుకు వచ్చిన నేతలతో ముచ్చటించడం అందరిని ఆశ్చర్యపరిచింది. రాహుల్ గాంధీ టీమ్ లో కీలక సభ్యురాలు, మాజీ ఎంపీ, తెలంగాణలో అధికార పార్టీకి ఇన్ చార్జిగా ఉంటూ మీనాక్షి నటరాజన్ మాత్రం తాను చెప్పినట్లుగా ఆర్భాటాలకు దూరంగా సాధారణంగానే తన పర్యటన కొనసాగించడం చర్చనీయాంశమైంది. నూతన ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ ను దిల్ కుష్ గెస్ట్ హౌస్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

**కీలక నేతలతో భేటీ**

తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త ఇన్‌చార్జ్ వచ్చీ రావడంలోనే తన మార్క్ ఏంటో చూపించారు. టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాగా, తమ పార్టీలో అంతర్గత రాజకీయాలు లేవని మీనాక్షి నటరాజన్ చెప్పారు. పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయనీ, అందరి అభిప్రాయాలకు సముచిత స్థానం ఉంటుందని చెప్పారు. అటు మీనాక్షి రాకపై కాంగ్రెస్ నేతలు స్పందించారు. ప్రభుత్వాన్ని, పార్టీని మీనాక్షి నటరాజన్ సమన్వయం చేస్తారని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి అన్నారు. పార్టీలో ఇప్పటి వరకూ జరిగిన వాటి గురించి మర్చిపోండి. ఇకపై మీనాక్షి ఆధ్వర్యంలో కార్యకర్తలకు న్యాయం జరుగుతుందన్నారు. మీనాక్షి నటరాజన్ బాగా పనిచేస్తారనే నమ్మకం ఉందని జగ్గారెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

## దేశ ప్రగతిలో విద్యార్థులదే కీలకపాత్ర

- సైన్స్ అభివృద్ధిని అధ్యయనం చేయాలి
- నూతన ఆవిష్కరణలకు హబ్‌గా భారత్
- రక్షణ రంగంలోనూ అనేక మార్పులు రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్
- డీఆర్‌డీవో విజ్ఞాన్ భవన్‌లో సైన్స్ డేకు హాజరైన కేంద్ర మంత్రి




**చట్టం -, హైదరాబాద్:**

ఇన్నోవేషన్, దేశ ప్రగతిలో విద్యార్థులదే కీలకపాత్ర అని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా డీఆర్‌డీవో విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన ప్రదర్శనకు కేంద్ర రక్షణమంత్రి హాజరై ప్రసంగించారు. నోబెల్ గ్రహీత సర్ సీవీ రామన్ ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నారని.. ఆయన గౌరవార్థం ఏటా ఆ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని గుర్తు చేశారు. ప్రస్తుతం వ్యవసాయంతో పాటు అన్ని రంగాల్లో సైన్స్ ముఖ్యపాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. తాను కూడా సైన్స్ విద్యార్థినేనని.. కొన్నాళ్లు సైన్స్ అధ్యాపకుడిగా కూడా పనిచేసినట్లు పునరుద్ఘాటించారు. సైన్స్ వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులు గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులనుద్దేశించి ప్రసంగించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మానవ పరిణామ క్రమాన్ని, సైన్స్ అభివృద్ధిని విద్యార్థులు అధ్యయనం చేయాలని సూచించారు. ఇన్నోవేషన్, దేశ ప్రగతిలో విద్యార్థులదే కీలకపాత్రన్న ఆయన.. అందుకనుగుణంగా కొత్త ఆవిష్కరణలకు అలవాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకనుగుణంగా ఉండాలన్నారు. నూతన ఆవిష్కరణలకు భారత్ హబ్‌గా రూపొందుతోందని పేర్కొన్నారు. దేశంలో సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతోందని, రక్షణ రంగంలోనూ అనేక మార్పులు తీసుకొస్తోందని తెలిపారు.

**దేశ రక్షణ బాధ్యత యువతదే..**

దేశ రక్షణ బాధ్యత యువతపైనే ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దేశ రక్షణలో హైదరాబాద్ దశాబ్దాలుగా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. 'విజ్ఞాన్ వైభవ్' ప్రదర్శనలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో కలిసి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ రక్షణలో తెలంగాణ పాత్ర కీలకంగా ఉందన్నారు. బీడీఎల్, హెచ్ఏఎల్, మిధాని వంటి కీలక సంస్థలు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సైన్స్ ప్రదర్శన వల్ల విద్యార్థులు, యువతకు దేశరక్షణ పట్ల అవగాహన కలుగుతుందన్నారు. ప్రస్తుతం యువత ఐటీ ఉద్యోగాలవైపే మొగ్గు చూపుతోందని.. సంప్రదాయ ఇంజినీరింగ్ విద్యపై కూడా విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సీఎం సూచించారు



## ఎస్ఎల్ బీసీ సహాయక చర్యల్లో కీలక పురోగతి

గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్ టెక్నాలజీ ద్వారా సొరంగం స్కానింగ్

**చట్టం, హైదరాబాద్:**

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం(ఎస్ఎల్‌బీసీ)లో చిక్కుకున్న వారి కోసం ముమ్మరంగా చేపట్టిన సహాయక చర్యల్లో కీలక పురోగతి కనిపించింది. టన్నెల్‌లో చిక్కుకున్న వారి ఆచూకీని గుర్తించేందుకు పలువిధాలా గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్ టెక్నాలజీ ద్వారా సొరంగం స్కానింగ్ చేస్తుండగా.. ఐదుచోట్ల మెత్తని భాగాలు ఉన్నట్లు స్కానింగ్‌లో గుర్తించారు. టీబీఎం ముందు భాగం, దెబ్బతిన్నభాగంలో ఐదు మెత్తని భాగాలను గుర్తించారు. దీంతో చిక్కుకుపోయిన వారు అక్కడే ఉన్నట్లుగా సహాయక సిబ్బంది భావిస్తున్నారు. మరోవైపు, ఆ మెత్తని భాగాలు మానవ దేహాలు కావచ్చు.. కాకపోవచ్చు అని అధికారులు పేర్కొంటున్నారు. మెత్తని భాగాలు ఉన్నచోట తవ్వకాలు జరపనున్నారు. తవ్విన తర్వాత మానవ దేహాలా కాదా అనేది స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అలాగే, ఈ ఘటనలో గల్లంతైనవారి పరిస్థితిపై కాసేపట్లో అధికారిక సమాచారం వచ్చే అవకాశం ఉంది.

**తప్పుడు వార్తల్ని నమ్మొద్దు: కలెక్టర్**

టన్నెల్‌లో మృతదేహాలు లభించాయనేది అవాస్తవమని నాగర్‌కర్నూలు కలెక్టర్ సంతోష్ స్పష్టంచేశారు. తప్పుడు వార్తలను ఎవరూ నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఏదైనా సమాచారం ఉంటే.. తామే వెల్లడిస్తామన్నారు.

## తెలంగాణ పాలిట సైంధవుడిలా కిషన్ రెడ్డి

- ఆయన వల్లే రాష్ట్రానికి ప్రాజెక్టులు రావడం లేదు.. మెట్రో ప్రాజెక్టుకు అనుమతి రాలేదు
- ఆర్‌ఆర్‌ఆర్ ప్రాజెక్టును కిషన్ రెడ్డి అడ్డుకున్నారు
- మేం ప్రధాని మోదీ వ్యక్తిగత ఆస్తుల్ని అడగడంలేదు
- రాష్ట్రానికి హక్కుగా రావాల్సినవి ఇవ్వమంటున్నం
- సీఎం రేవంత్ రెడ్డి సంచలన కామెంట్స్
- గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడిన సీఎం



**హైదరాబాద్:** కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వల్లే రాష్ట్రానికి ప్రాజెక్టులు రావడంలేదని.. తెలంగాణ పాలిట ఆయన సైంధవుడిలా మారారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వం తీరుపైనా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కిషన్ రెడ్డి వల్లే రాష్ట్రానికి మెట్రో ప్రాజెక్టు అనుమతి లభించడంలేదన్నారు. "మీరు ప్రత్యేకంగా తెలంగాణకు తీసుకొచ్చిన ప్రాజెక్టు ఏంటో చెప్పండి కిషన్ రెడ్డి గారూ.. నోరు వేసుకొని బెదిరిస్తే భయపడేవారు ఇక్కడెవరూ లేరు. మెట్రో, ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టులను కిషన్ రెడ్డి అడ్డుకొంటున్నారు. సబర్మతి సుందరీకరణను ప్రశంసించిన కిషన్ రెడ్డి మూసీ ప్రక్షాళన ప్రాజెక్టును మాత్రం వ్యతిరేకిస్తున్నారు. మేం ప్రధాని మోదీ వ్యక్తిగత ఆస్తుల్ని అడగడంలేదు. రాష్ట్రం నుంచి కేంద్రానికి భారీగా పన్నులు వెళ్తున్నాయి. తెలంగాణ చెల్లించిన పన్నుల్లో పావలా కూడా రాష్ట్రానికి రావట్లేదు. కేంద్ర ప్రభుత్వం నిధులన్నీ యూపీ, బిహార్‌లకే ఇస్తోంది" అని విమర్శించారు. "తెలంగాణలో ప్రాజెక్టుల గురించి కేంద్రమంత్రి వర్గంలో ఎప్పుడైనా ప్రస్తావించారా? ఇప్పటివరకు ఎన్ని ప్రాజెక్టులను మీరు రాష్ట్రానికి సాధించారు. తెలంగాణ కోసం కేంద్రాన్ని ఏం అడిగారో చెప్పండి. మీరు ప్రస్తావించినవేంటో చెప్పండి. మీకు చిత్తశుద్ధి లేదు. సైంధవ పాత్ర పోషిస్తున్నారు. మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలంటే ఈ ప్రాజెక్టులన్నింటికీ అనుమతులు తీసుకొని హైదరాబాద్‌కు రావాలి. గతంలో ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఎన్ని కోట్ల మందికి ఇచ్చారో చెప్పండి. తెలంగాణలో కేంద్రం ఎన్ని ఇళ్లు ఇచ్చిందో చెప్పండి. రైతులకు నల్ల చట్టాలు తీసుకొచ్చి కేంద్రం వందల మందిని బలితీసుకుంది. మెట్రో నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు ఉన్నాయా అని కిషన్ రెడ్డి అవహేళన చేస్తున్నారు. మేం దిల్లీకి వెళ్లి లిక్కర్ దందాలు చేయడంలేదు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

# సిద్దిపేటలో ఎన్ బి టీ పుస్తక పరిక్రమ..

- పుస్తకాలు చదవాలి... ఎదగాలి
- జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ వారి నేషనల్ బుక్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా సంచార పుస్తక ప్రదర్శనలో భాగంగా మల్టీపర్పస్ హైస్కూల్ సిద్దిపేట లో సంచార పుస్తక ప్రదర్శనను జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్ మాట్లాడుతూ బాలలు పుస్తకాలు చదవాలి. ఎదగాలి అంటూ బాలల భవిష్యత్తు బంగారుమయం కావాలంటే పుస్తక పఠనం ఎంతో అవసరమని, అందుకు ఇట్టి సంచార పుస్తక ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సిద్దిపేట పట్టణంలో పాటుగా జిల్లాలోని పలు ప్రాంతాలలో మార్చి రెండు వరకు సంచార పుస్తక ప్రదర్శన జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్ బి టీ రీజినల్ మేనేజర్ డాక్టర్ పతిపాక మోహన్, సెక్టోరియల్ ఆఫీసర్ భాస్కర్, మండల విద్యాధికారి రాజ ప్రభాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, కవులు ఐతా చంద్రయ్య, గరిపల్లి అశోక్, జంగిటి శాంతాకుమారి, సమ్మెట ఉమాదేవి, ఎన్నవెల్లి రాజమౌళి, ఉండ్రాళ్ల రాజేశం, అమ్మన చంద్రారెడ్డి, డబ్బికార్ సురేందర్, పప్పుల రాజిరెడ్డి, కొడిచెల్లి రామానుజ, జెగ్గారి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి సంగమం వైపు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలి




**చట్టం రెంజల్ :** బాబ్లీ గేట్లు ఎత్తుతున్న నేపథ్యంలో రెంజల్ మండలం కందకుర్తి త్రివేణి సంగమం వైపు నీటి ప్రవాహం పెరిగే అవకాశాలు ఉన్నందున అటువైపుగా వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని రెంజల్ ఎస్సై ఈ. సాయన్న తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రకటనను శుక్రవారం రెంజల్ పోలీసులు విడుదల చేశారు. పుష్కర ఘాట్ మరియు గోదావరి నది బ్రిడ్జి పైకి పశువుల కాపర్లు వెళ్లకూడదని హెచ్చరికలు జారీ చేశారు. ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. భక్తులు కూడా త్రివేణి సంగమము లో స్నానాలు ఆచరించేటప్పుడు తగు జాగ్రత్తలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. మార్చు ఒకటవ తేదీన బాబ్లీ గేట్లను ఎత్తనున్నారు. ఈ సందర్భాన్ని ప్రతి ఒక్కరూ దృష్టిలో ఉంచాలని పోలీసులు కోరారు.

# మానవత్వం చాటిన కానిస్టేబుల్ అఫ్జల్..



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** మంతూర్ గ్రామానికి చెందిన మహిళా సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో ఎ పాజిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రులు ద్వారా సమాచారం తెలుసుకున్న వన్ టౌన్ కానిస్టేబుల్ అఫ్జల్ వెంటనే స్పందించి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న ఆమె యొక్క కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# మహాదేవ్ శోభాయాత్రలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతరావు



**చట్టం బిచ్కుంద:** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని కాశీ విశ్వనాథ మఠాధిపతి శ్రీ సోమాయప్ప ఆధ్వర్యంలో జరిగిన మహా దేవ్ శోభ యాత్రలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మరియు మాజీ శాసనసభ్యులు హనుమంత్ సిందే పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మల్లికార్జున అప్ప, రమేష్ దేశాయ్, సిద్ధప్ప పటేల్, భాస్కర్ రెడ్డి కలీం, తుకారం, కల్లాలి బందు పటేల్, రాజప్ప, ధర్పల్లి గంగాధర్, సాయిల్ రమేష్ సెట్ కార్, సుధీర్ చోప్రా, సంజు పటేల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# రవీంద్ర హైస్కూల్లో ఘణంగా జాతీయ సైన్స్ డే



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట స్థానిక రవీంద్ర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్ ను ఘనంగా నిర్వహించారు. దాదాపు 150 ఎగ్జిబిట్లను విద్యార్థులు ప్రదర్శించారు. చంద్రయాన్, మంకీ గన్, కాళేశ్వరం ప్రాజెక్ట్, అగ్ని పర్వతాలు నమూనా లాంటి ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఈ హరికిషన్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో శాస్త్రీయ విజ్ఞానం ప్రతి విద్యార్థికి అవసరమని మరియు విజ్ఞాన శాస్త్రాన్ని ప్రతి ఒక్క విద్యార్థి చిన్నప్పటినుంచే అలవర్చుకోవాలని తెలిపారు. తర్వాత పాఠశాల సైన్సు ఉపాధ్యా యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు శ్యామ్ కుమార్, మమత, శిరీష తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వాసవి హైస్కూల్లో విద్యార్థులు సైన్స్ డే ....




**చట్టం మద్నూర్:** కామారెడ్డి జిల్లా మద్దూరు మండల కేంద్రంలోని సైన్స్ డే సందర్భంగా శ్రీ వాసవి హైస్కూల్ విద్యార్థులు ఘనంగా సైన్స్ డే నిర్వహించడం జరిగింది. పాఠశాలలో 150 కి పైగా వివిధ రకాల ప్రయోగ ప్రదర్శనలను విద్యార్థులు వారి సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్రదర్శించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల సెక్రెటరీ ఉమాకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు సర్ C.V రామన్, అబ్దుల్ కలాం సార్ లాగా ఉన్నతమైన ఆలోచనలు కలిగి ఉన్నత ఆశయాలను పూర్తిచేయాలన్నారు. ఇంకా విద్యార్థులకు సైన్స్ పైన ఎక్కువ అబిరుచి ఎర్పరుచుకోవాలి. మంచి డాక్టర్లు, సైంటిస్టులు తయారై దేశానికి ఉపయోగపడే విధంగా తయారవాలని తెలియ జేశారు. సైన్స్ డేలో బాగంగా పాఠశాల సెక్రెటరీ ఉమాకాంత్, డైరెక్టర్ శశికాంత్ ప్రిన్సిపల్ వినోద్ సైన్స్ టీచర్స్ స్నేహా మేమ్, యాదవ్, పండరి ఇతర ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాలలో సైన్స్ మేళా



**చట్టం, బీబీపేట్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ( బాలుర ) ఉన్నత పాఠశాలలో శుక్రవారం 64 ప్రదర్శనలతో సైన్స్ మేళా కార్యక్రమం నిర్వహించారు. సి వి రామన్ జన్మదిన సందర్భంగా నేషనల్ సైన్స్ డే ఏర్పాటు చేసినట్లు ప్రదనోపాధ్యాయులు మూల రవీంద్రా రెడ్డి తెలిపారు. ఈమేళా కార్యక్రమంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఆకర్షణీయ ప్రదర్శనకు విద్యార్థులను ప్రోత్సహించిన సైన్స్ టీచర్లు నాగరాజు, స్వామి, ప్రేమలత, గీత తిరుపతి లను ప్రదనోపాధ్యాయులు, సహచర ఉపాద్యాయులు, విశ్వమోహన్ తదితరులు అభినందించారు .

# "ఇంకెన్నాళ్లు నిర్లక్ష్యం?" విద్యార్థుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నా చర్యలు శూన్యం

- ఆటో బోల్తా ఘటనలో గాయపడిన విద్యార్థులను పరామర్శించిన ఎస్ఎఫ్ఐ
- గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలి.
- విద్యార్థుల భద్రతకు కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్
- ఎంఈఓ, ఆర్టిఏ అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టాలి.

**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లాలో చోటుచేసుకున్న ఆటో బోల్తా ఘటనలో గాయపడిన విద్యార్థులను ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ పలువురు నాయకులు పరామర్శించారు. సంఘటన ఎలా జరిగిందో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

**ప్రమాదంలో గాయపడిన విద్యార్థులు**

ఈ ఘటనలో శ్రీ చైతన్య స్కూల్ మరియు సత్య సాయి స్కూల్స్ విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. వరుసగా ప్రమాదాల చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ఎంఈఓ (మండల విద్యాధికారి) ఏం చేస్తున్నారు? అని ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రశ్నించారు. వెంటనే స్కూల్ యాజమాన్యాలతో సమావేశమై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ఆర్టిఏ అధికారుల నిర్లక్ష్యం**

విద్యార్థుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నా, ఆర్టిఏ (రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ) అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని వినతిపత్రాలు ఇచ్చినా, సంబంధిత అధికారులను కలిసి వివరించినా పరిస్థితిలో మార్పు లేకపోవడం దిగ్భ్రాంతికరం అని పేర్కొన్నారు. బస్సులు, ఆటోలపై ఎలాంటి తనిఖీలు జరపకుండా, వాటి ఫిట్‌నెస్‌పై పరీక్షలు నిర్వహించకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనీ విద్యార్థి సంఘాలు మండిపడుతున్నారు. విద్యార్థుల ప్రాణాలకు అతి పెద్ద ప్రమాదంగా మారుతున్న ఈ పరిస్థితిని నిర్లక్ష్యంగా చూస్తూ ఉండిపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని వారు ఆ గ్రామం వ్యక్తం చేశారు.

**ప్రమాదాలపై అధికారులు వెంటనే స్పందించాలి.**

ఇటీవల ఒక స్కూల్ బస్సు ప్రమాదానికి గురైన ఘటనను మరిచిపోకముందే, మరో స్కూల్లో ఆటో బోల్తా ఘటన, మరో ప్రాంతంలో మరో ప్రమాదం చోటుచేసుకోవడం గమనించాల్సిన విషయం అని ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. విద్యార్థుల



ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నా సంబంధిత అధికారులు ఏ మాత్రం స్పందించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రతి స్కూల్ బస్సు, ఆటోలకు తక్షణమే ఫిట్‌నెస్ పరీక్షలు చేయాలి. ఫిట్నెస్ గడువు ముగిసిన వాహనాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల భద్రతకు సంబంధించి ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించి కఠినంగా అమలు చేయాలి.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, టౌన్ ప్రెసిడెంట్ సుమయిర్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సంస్కృతిక నృత్య ప్రదర్శన విజేతలకు బహుమతులు

- ఫస్ట్ ప్రైజ్ సద్గురు బండ అయ్యప్ప స్కూల్
- సెకండ్ ప్రైజ్ జ్యోతిబాపూలే బిచ్కుంద



**చట్టం బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని శ్రీ కాశీ విశ్వనాథదేవాలయం శ్రీ సద్గురు బస్వలింగప్ప స్వామి సంస్థాన్ మఠంలో మఠాధిపతి శ్రీ సోమాయప్ప ఆధ్వర్యంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. వరుసగా రెండు రోజులు సాంస్కృతిక నృత్యప్రదర్శన పోటీలు నిర్వహించారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు వారి సతీమణి అర్చనతో కలిసి పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఈ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యప్రదర్శనలు వీక్షించి, విజేతలను ఎంపిక చేసి వారికి నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు, అదేవిధంగా అద్భుతమైన ప్రదర్శనలతో పోటీలలో పాల్గొన్న వారందరినీ అభినందించారు..జుక్కల్ నియోజక వర్గం మరియు పరిసర ప్రాంతాల్లో ఇంతటి ప్రతిభ గల విద్యార్థులు, మట్టిలో మాణిక్యాలు ఉన్నారంటూ సంతోషం వ్యక్తం చేశారు. ప్రతీ ఒక్కరి పెర్ఫార్మన్స్ ఎంతో ఆకట్టుకున్నదని చెప్పారు. మన సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవి అని.. వాటిని కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మాజీ ఎమ్మెల్యే హనుమంత్ సిందే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లికార్జున అప్ప సెట్ కార్, కుమార్ సెట్ కొలవార్, బిజెపి మండల అధ్యక్షుడు విష్ణు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్ ,బిచ్కుంద కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సాయిల్ రమేష్ సెట్, భాస్కర్ రెడ్డి, యోగేష్, సాయిని అశోక్, జ్యోతిబా పూలే ప్రిన్సిపాల్ భరత్ భూషణ్, కలీం, యోగేష్ పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయలో ఘనంగా జాతీయ సైన్ దినోత్సవం...



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ టెక్నో హైస్కూల్లో ఈరోజు జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని, విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులు చేసి, బాల శాస్త్రవేత్తలుగా మారి ఔరా!అనిపించి, అబ్రపరిచారు. సైన్స్ ప్రాజెక్టను పరిశీలించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ప్రముఖులు పాఠశాలలో విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను చూసి అభినందించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీచర్ ఏం ఎల్ సి అభ్యర్థి, బిస్మాట్ స్టేట్ జనరల్ సెక్రటరి జగ్గు మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ- - -నేటి బాలలే రేపటి పౌరులు, ఈరోజు చేసిన సైన్స్ పరికరాలు రేపటి శాస్త్రవేత్తలుగా మారుస్తాయని ఉద్బోధించారు. విద్యార్థులు చిన్ననాటి నుండే మహాత్ముల అడుగుజాడల్లో పయనించి, గొప్పవారిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహించడం వల్ల, విద్యార్థులలోని సృజనాత్మకత బయటపడి వారిని ఉన్నతులుగా తయారు చేస్తుందన్నారు. అందుకోసం ప్రతి తల్లిదండ్రులు విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తూ, వారిని నిరంతరం మంచి విషయాలను బోధించే, పాఠశాలలో చేర్పించాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులకు నగదు బహుమతులతో పాటు మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# నలంద లో జాతీయ విజ్ఞాన దినోత్సవం




**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మామిడిపల్లి పరిధిలోని నలంద హైస్కూల్ లో జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ ప్రసాద్ సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాల వేసి, భౌతిక శాస్త్రంలో రామన్ ఏఫెక్టు కనిపెట్టిన చంద్రశేఖర వెంకటరమాన్ తన పరిశోధన ఫలితాన్ని ధ్రువికరించిన రోజే మన భారత ప్రభుత్వం నేషనల్ సైన్స్ డే గా 1987 ఫిబ్రవరి 28 నుంచి జరుపుకుంటున్నాం అని అన్నారు. రాయల్ స్విడిస్ అకాడమీ భౌతిక శాస్త్రనికి 1930లో నోబెల్ బహుమతి ప్రదానం చేశారన్నారు. ప్రధానోపాధ్యాయులు సాగర్, మాట్లాడుతూ చిన్న నాటి నుంచే పరిశోధనలు చేయడం ద్వారా భవిష్యత్ కు మంచి బాటలు వేస్తుంది అన్నారు. కష్టపడితే మంచి ఫలితాలు వస్తాయని రామన్ ని ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు.మా పాఠశాల తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు జిల్లాస్థాయిలో ఎం.శ్రీలక్ష్మి, సి.హెచ్ సహస్ర, సహజ పద్ధతుల ద్వారా వ్యవసాయం ఎలా చేయాలి ఎలా ఉపయోగించుకొని ముందుతారాలకు ఏవిధంగా ఆదర్శం కావాలి అనేది కండ్లకు కట్టినట్లు వివరించారు. సహజ ఎరువులను ఉపయోగించి పంట దిగుబడులను ఎలా పెంచాలో తెలిపారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వీరిద్దరిని సైన్స్ ఫెయిర్ నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ ఉపాధ్యాయులు వీరిని బహుమతులతో సత్కరించారన్నారు. మళ్లీ రాష్టస్థాయిలో కూడా మంచి ప్రదర్శన ఇచ్చారన్నారు. వీరికి సర్టిఫికెట్స్, మెమోంటస్తో సత్కరించారు. పాఠశాల యాజమాన్యం ప్రాజెక్టును చక్కగా ప్రదర్శించినందుకు విద్యార్థినిలను శాలువా, మెమోంట్స్ తో సత్కరించారు.

# గణిత అంశాలపై విద్యార్థుల ప్రదర్శన అభినందనీయం : ప్రిన్సిపాల్ డా. జి. సునీత



చట్టం సిద్దిపేట ప్రతినిధి : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మోడల్స్ ప్రెజెంటేషన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ డా. జి.సునీత హాజరై గణిత సంబంధిత అంశాలపై విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల నమూనాలను సందర్శించారు. ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాలలు మరియు కళాశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు హాజరై ఈ నమూనాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను, అధ్యాపకులను ప్రిన్సిపల్ డా. జి. సునీత అభినందించారు. గణిత శాస్త్ర విభాగాధిపతి డా. డి. పవన్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ అయోధ్య రెడ్డి వివిధ విభాగ అధిపతులు మరియు గణిత విభాగానికి సంబంధించిన అధ్యాపకులు రాధిక, డా. లక్ష్మీనరసింహారెడ్డి, డా. సంగీత డా.దీపిక, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సైన్స్ దినోత్సవం.



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని జక్రాన్ పల్లి మండలం బాలనగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం రోజు సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు తయారు చేసిన వివిధ సైన్స్ చార్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు అయినటువంటి సునీత, ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశామాంజస, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, విట్టల్ రావు, సుజాత, రేవతి, నరసయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్మైల్ ఫీస్ట్ ఘనంగా 15వ వార్షికోత్సవం




**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో ని శ్రవణ్ గార్డెన్ లో స్మైల్ ద స్కూల్ 15వ వార్షికోత్సవ స్మైల్ ఫీస్ట్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగుల రాట్నం సీరియల్ లో నటించిన పద్మావతి, దివ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారంగా చదవాలన్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల పై ఒత్తిడి తెవద్దన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి స్థాయికి రావాలన్నారు. చెడు మార్గంలో పయనించవద్దని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన డ్యాన్స్ లు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రఫీయొద్దీన్ గోహర్, ప్రిన్సిపాల్ షబానా గోహేర్, ఉపాధ్యాయులు ప్రసన్న లక్ష్మి, సవిత, సింధూర, శ్రావణి, సిందూజ, రోజా, సరిత, స్వప్న, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ధర్పల్లి లో ఘనంగా ప్రపంచ టైలర్స్ డే



**చట్టం ధర్పల్లి.** ప్రపంచ టైలర్స్ డే పురస్కరించుకొని ధర్పల్లి మండల కేంద్రంలో శుక్రవారం మండల టైలర్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంగళ లింబాద్రి ఆధ్వర్యంలో ప్రపంచ టైలర్ డే వేడుకలను జరుపుకున్నారు . కేకు కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. వస్త్రాన్ని టైలర్ తన నైపుణ్యంతో షర్ట్ గా ప్యాంటుగా మలిచి అవి వేసుకునే వారికి ఉందాతనాన్ని తెచ్చారని, అలాంటి పనితనం రోజురోజుకు కనుమరుగవుతోందని, దీనికి ప్రధాన కారణం రెడీమేడ్ దుస్తులు విపని లో కి రావడమే కారణమన్నారు. ప్రభుత్వం డీలర్లకు ఆర్థిక సహాయాన్ని అందజేసి వారికి పూర్వ వైభవం తీసుకురావాలని అసోసియేషన్ సభ్యులు సూచించారు. టైలర్లు తమ అసోసియేషన్ నిర్మించుకోవడానికి ప్రభుత్వం ఒక స్థలాన్ని చూపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి చిన్న గంగాధర్, కట్ట సాగర్, దాసరి లింబాద్రి ,క్యాదరి శ్రీనివాస్, శ్రీధర్, గణేష్ ,ఎస్. గంగాధర్ స్వామి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా సైన్స్ దినోత్సవం




**చట్టం ధర్పల్లి.** భౌతిక శాస్త్రవేత్త రామన్ ఎఫెక్ట్ను జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్న నేపథ్యంలో, ధర్పల్లి మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఉపాధ్యాయులు విద్యార్థుల తో ఘనంగా నిర్వహించుకున్నారు. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ప్రపంచ అభివృద్ధి సైన్స్ అభివృద్ధితో ముడిపడి ఉందని, సైన్స్ యొక్క విశిష్టతను ప్రతి విద్యార్థి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు తమ ప్రతిభతో తయారుచేసిన సైన్స్ పరికరాలను ప్రదర్శించారు. మండలంలోని దమ్మన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు సైన్స్ విశిష్టత గురించి తెలియజేశారు .మండల కేంద్రంలోని లిటిల్ హార్ట్ మోడల్ పాఠశాలలో విద్యార్థులు సైన్స్ పరికరాలను ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో రామచందర్, ప్రధానోపాధ్యాయులు బి.ఏ. సాధన ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక
CHATTAM NEWS
@ChattamTV
శనివారం
01.03.2025


# మేరు సంఘ సమస్యలను అసెంబ్లీలో ప్రశ్నిస్తా : అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

**చట్టం, నిజామాబాద్ ప్రతినిధి :** జాతీయ టైలర్స్ డే సందర్బంగా ఆదర్శనగర్ మేరు టైలర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మేరు సంఘంలో నిర్వహించిన టైలర్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సాహించే విదంగా విశ్వకర్మ యోజన పథకం తీసుకురావడం జరిగిందన్నారు. ఈ పథకం ధ్వరా కుల వృత్తులు చేసుకునేవారికి చేయూతగా పని నైపుణ్యాన్ని పెంపొందించే శిక్షణ తరగలు, శిక్షణ సమయంలో 500 ఉపకారవేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు, పనిముట్లు ఇతర పరికరాలకు ఎటువంటి పూచి కత్తు లేకుండా 2 లక్షల వరకు బ్యాంకులు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. టైలర్స్ పని చేసుకునే మేరు కులస్థులు ఎన్నో సమస్యలతో సతమతం అవుతున్నారని వాళ్ళ న్యాయపరమైన డిమాండ్లను అసెంబ్లీలో లేవనేత్తుతనని హామీ ఇచ్చారు.



**డిమాండ్స్**

మేరు కులావృత్తులు చేసుకునే వారికీ ఉచిత కరెంటు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మేరు కుల కార్పొరేషన్ ఏర్పాటుకు పరిమితం కాకుండా మేరు కుల సంఘం అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని, మేరు కుల వృత్తులు చేసుకునే వారికీ ప్రభుత్వం చొరవ తీసుకోని 5 లక్షల ఇన్సూరెన్స్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేసారు. అలాగే 50 ఏళ్ళు పై బడిన మేరు సోదరులకు పెన్షన్ సదుపాయం కూడా కల్పించాలని అన్నారు. బట్టలు కుట్టే దర్జీ సోదరి, సోదరిమనులకు కుట్టు మిషన్లు ఉచితంగా అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వాలు చేపట్టి కుల వృత్తులు చేసుకునే వారికీ చేయూతనివ్వాలని అన్నారు. అంతర్జాతీయ టైలర్స్ డే సందర్బంగా కుల వృత్తి చేసుకునే వారికీ ధన్‌పాల్ లక్ష్మి బాయ్ & విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5 కుట్టు మిషన్లు ఉచితంగా ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగ కిషన్, జిల్లా అధ్యక్షులు సోమా హనుమంత రావు, నగర అధ్యక్షులు దశరథమ్, స్థానిక కార్పొరేటర్ గడుగు రోహిత్, ఎర్రం సుదీర్, మేరు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ పదవి విరమణకి హాజరయిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**చట్టం, బోథ్;** బోథ్ మండలంలోని పొచ్చర గ్రామానికి చెందిన ఏలేటి లింగారెడ్డి బోథ్ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో SA గా విధులు నిర్వహిస్తు శుక్రవారం పదవి విరమణ పొందుతున్న సందర్భంగా పొచ్చర గ్రామంలో గల రెడ్డి, రైతు కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా పదవి విరమణ పొందుతున్న ఏలేటి లింగారెడ్డి ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే లింగారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తూ వారి పిల్లలతో పాటు అనేక మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన లింగారెడ్డి ఇకముందు కూడా విద్యార్థుల ఎదుగుదలకు తోడ్పాటుగా ఉండాలని విద్యార్థి ఉన్నత స్థాయికి చేరితే ఆ ఉపాధ్యాయుడికే పెరు వస్తుందని అన్నారు.వీరి వెంట మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, నెరడిగొండ మాజీ ఎంపిపి రాథోడ్ సజన్, మాజీ వైస్ ఎంపిపి స్వామి, మాజీ సర్పంచులు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల జాతరకు వచ్చిన భక్తుడు అదృశ్యం



**చట్టం కొల్చారం :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ బాగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పేర్ల పెంటయ్య 42 శివ రాత్రి నాడు ఏడుపాయల నవరాత్రుల సందర్భంగా. ఇంటి నుండి జాతరకు వెళ్లినట్లు తర్వాత ఇంటికి రాకపోవడంతో బంధువుల వద్ద స్నేహితుల వద్ద వెతకగా ఆచూకీ లభ్యం కాకపోవడంతో కొల్చారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. అతని వయసు 42 సంవత్సరాలు ఉంటుందని భార్య లక్ష్మి, తమ్ముడు తుల్జారం. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పై ఫోటోలో ఉన్న వ్యక్తి ఎక్కడైనా కనిపిస్తే 7032423857. 9346153018 ఈ నెంబర్లకు తెలపాలని అన్నారు.

# జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు..

- **జిల్లా ఎస్.పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి**




**చట్టం మెదక్ :** మెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని (మార్చ్ 01 వ తేది నుండి 31 వ తేదీ వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపారు.

# ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం





**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని శ్రీ భాషితా స్కూల్ లో శుక్రవారం రోజు జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్య, రోబోటిక్స్ ఎక్స్‌పో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించే గొప్ప వేదికను పొందారు. కృత్రిమ మేధస్సు ఏఐ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ లాట్ ఆధారిత ప్రాజెక్ట్‌లను విద్యార్థులు రూపొందించి ప్రదర్శించారు. ఇది వారి సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలను ప్రతిబింబించింది. ఈ ఎక్స్‌పోలో 12కు పైగా వైవిధ్యమైన ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి. ముఖ్యంగా రోబోటిక్స్ విభాగంలో ఈ ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఫైర్ ఫైటింగ్ రోబోట్, హ్యూమన్ ఫాలోయింగ్ రోబోట్, అబ్‌స్టాకిల్ అవాయిడింగ్ రోబోట్, జెష్చర్‌కంట్రోల్డ్ వైర్‌లెస్ రోబోట్, లైన్ ఫాలోయింగ్ రోబోట్, వైఫై నియంత్రిత ఎల్ఈడీ డిస్‌ప్లే, ఆటోమేటిక్ వాటర్ ట్యాప్ ఫర్ శానిటైజేషన్, టచ్‌లెస్ శానిటైజర్ డిస్పెన్సర్, ఈ ప్రాజెక్టులు విద్యార్థుల సాంకేతిక నైపుణ్యం, సృజనాత్మక ఆలోచనలను ప్రతిబింబిస్తున్నాయనీ పాఠశాల కరస్పాండెంట్ సుందర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణిత శాస్త్రాలలో స్టెమ్ యువతను ప్రోత్సహించేందుకు ఈ ఎక్స్‌పో సహాయపడిందన్నారు.ఈ వేడుకను విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హాజరై సందర్శించారు. విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ, ఈ ఎక్స్‌పో వారికి గొప్ప ప్రేరణనిచ్చిందని వారు తెలిపారు. ఈ ప్రదర్శన భవిష్యత్ సాంకేతికతను అన్వేషించడానికి కొత్త తరాలను ఉత్సాహపరచడంలో విజయవంతమైందన్నారు.

# ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ఘనంగా వైజ్ఞానిక ప్రదర్శన



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ శివారులో గల గాంధీనగర్ లోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో శుక్రవారం రోజు వైజ్ఞానిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ అద్భుత వైజ్ఞానిక పరికరాలను ఉపయోగించి వినూత్నమైన ప్రాజెక్టులను తయారు చేశారు. వాటిని అత్యుత్సాహంతో వారి స్నేహితులు, ఉపాధ్యాయుల ముందర వైజ్ఞానిక నమూనాలను ప్రదర్శించారు. ఈ ప్రాజెక్టులు సృజనాత్మక పద్ధతిలో ఆలోచనలను కల్పించే విధంగా ఉన్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు తాము తయారుచేసిన ప్రాజెక్టులను వాటి యొక్క వైజ్ఞానిక అంశాలను అందరికీ అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చురుగ్గా పాల్గొని వైజ్ఞానిక రంగంలో విద్యార్థులు మరింత రాణించాలని ఇంకా ఎన్నో నూతన ప్రాజెక్టులను తయారుచేసి భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని విద్యార్థులని ప్రోత్సహించారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని టీచర్స్ కాలనీలో గల శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో శుక్రవారం రోజు ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోనే విద్యార్థిని విద్యార్థులు సైన్స్ కి సంబంధించినటువంటి వివిధ పరికరాలను ప్రాజెక్టుగా తయారు చేసి వాటినీ వివరించారు. పాఠశాల విద్యార్థులు అందరూ సైన్స్ పరంగా కూడా మంచి జ్ఞానాన్ని పొంది ఉండాలని, సైన్స్ కి సంబంధించిన ప్రతి విషయాన్ని తెలుసుకొని అవగాహన పరుచుకొని ముందుకెళ్లాలని పాఠశాల ప్రిన్సిపల్ వినోద్ కుమార్ తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు తయారు చేసినటువంటి సైన్సు ప్రాజెక్టులు పాఠశాల మేనేజ్మెంట్ భాను తేజ్, ప్రిన్సిపల్ వినోద్ కుమార్, మాతాజీలు, విద్యార్థిని విద్యార్థులు సందర్శించారు.

# ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలి



**చట్టం గూడూరు :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కన గల ఐటీడీఏ విద్యా కేంద్ర ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలని శుక్రవారం తుడుందెబ్బ ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్ కోమల వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ భూభాగంలో 1/59,1/70 మరియు ఆర్టికల్ 19(5) కి విరుద్ధంగా గూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కన గత 20 సంవత్సరాల. క్రితం ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన విద్యా కేంద్రం ఉండేదని, ఆ విద్యా కేంద్రానికి సంబంధించిన ప్రభుత్వ భూమిని కొందరు గిరిజనేతర్లు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని, ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకొని అట్టి నిర్మాణాలు వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోతుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిగా నాగేశ్వరావు దొర, తుడుందెబ్బ జిల్లా, మండల అధ్యక్షులు బొల్లి సారయ్య, లింగాల కిరణ్ కుమార్, తుడుందెబ్బ నాయకులు పడిగా మంగయ్య దొర, కొట్టెం వజ్జయ్య, ఈసం మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు

# అడవుల సంరక్షణ మనందరి బాధ్యత

- **ఎఫ్ఆర్వో రవి మోహన్ బట్**
- **ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో అనంతరావు**




**చట్టం ఇందల్వాయి :** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి ఫారెస్ట్ రేంజ్ శాఖ ఆధ్వర్యంలో అడవుల సంరక్షణ మనందరి బాధ్యత అడవులకు నిప్పు మానవాళికి ముప్పు అనే అంశం పైన ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో అటవీ శాఖ అధికారులు, అగ్నిమాపక, పంచాయతీ కార్యదర్శులు, వీడీసీ సభ్యులతో ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి మోహన్ బట్ సమావేశం నిర్వహించారు. ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనంతరావు హాజరయ్యారు, అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనంతరావు మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభమైనందున అడవులకు నిప్పు పెట్టడం, అడవుల్లో ఉన్న చెట్లను నరికి వేయడం మానవాళికి ముప్పన్నారు, అడవులను కాపాడుకున్నప్పుడే మానవులు మానవజాతి ఆనందంగా జీవించగలుగుతామన్నారు. చెట్లు ఉండడం వల్లనే ఆక్సిజన్ అందడం వర్షాలు సమృద్ధిగా పడడం జరుగుతుందన్నారు. ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి మోహన్ బట్ మాట్లాడుతూ అడవులకు నిప్పు పెట్టడం అడవులను నరికి వేయడం వంటి చర్యలను ప్రజలు మానుకోవాలన్నారు లేని పక్షంలో అటేజ్ సంరక్షణ ఆధ్వర్యంలో కఠినపరమైన చర్యలు తీసుకొని కేసులు చేయడం జరుగుతుందన్నారు. రైతులు వేసుకున్న పంట పొలాలకు చాలావరకు ముప్పు చేకూరి అవకాశం ఉంటుందని అన్నారు. అటవీ శాఖ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగిన అటవీ శాఖకు వెంటనే సమాచారం అందించాలన్నారు. దీనిని ప్రజలందరూ గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అతిక్, భాస్కర్, శ్రీకాంత్, రాజేశ్వర్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తుకారాం బీట్, ఆఫీసర్స్ రాకేష్, పోషణ ప్రశాంత్, ఉదయ్, వంశీ, రాములు, ఖదీర్, సిబ్బంది గణేష్ సిబ్బంది ,పంచాయతీ కార్యదర్శులు ,వివిధ గ్రామాల వీడిసి చైర్మన్లుశ్రీపతి జితేందర్, సభ్యులు పాశం శ్రీనివాస్, బోర్వెల్ రాజేందర్, అరపల్లి దశరథ్, తుమ్మల చంటి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి

- **ఉద్యోగ విరమణ పొందిన అధికారిని సన్మానించి, జ్ఞాపిక అందచేసిన పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్**



**చట్టం రామగుండం కమిషనరేట్:** పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్ఐ ని రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఉద్యోగ విరమణ పొందుతున్న ఏఎస్ఐ ని ,కుటుంబ సభ్యులను శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగ విరమణ పొందిన వి. వెంకటేశ్వర్లు ఏఎస్ఐ 1678, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ రామగుండం. 1989 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా ఎంపికై అంచలంచలుగా ఎదిగి ఏఎస్ఐ గా పదోన్నతి పొంది కుటుంబ సభ్యుల సహకారంతో 35 సంవత్సరాల, 07 నెలల,12 రోజులు విధులు విజయవంతంగా నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ...... సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి ఉద్యోగ విరమణ పొందుతున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు సేవా చేయడానికి పోలీస్ విధులను సక్రమంగా నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు. ఉద్యోగ విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ సంధ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, మల్లేశం, సంపత్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉషోదయ పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు



**చట్టం, బోథ్:** స్థానిక సోనాల ఉషోదయ పాఠశాలలో శుక్రవారం సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా సర్.సి.వి. రామన్ ఫోటోకు పూలమాలవేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. గంగాధర్ మాట్లాడుతూ సైన్స్ ఆదిమానవుడి నుండి నేడుఆధునిక మానవుడి వరకు ఎంతగానో అభివృద్ధి చెందిందని విద్యార్థులకు వివరించారు. సర్ సివి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ ఫలితాలు గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన వివిధ సైన్స్ ఎగ్జిబిట్స్ మోడల్స్ పరిశీలించారూ. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు వెంకటస్వామి, సంజయ్, భూషణ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్ లో లయన్స్ క్లబ్ వారి ఉచిత కంటి వైద్య శిబిరం



**చట్టం, నవీపేట్ :** నవీపేట్ మండలం కమలాపూర్ లో బోధన్ లైన్స్ కంటి ఆసుపత్రి వారి మొబైల్ వ్యాన్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహణ ఇన్చార్జ్ హనుమంత్ రావు మాట్లాడుతూ గ్రామంలో 50 మందిని పరీక్షించగా అందులో 20 మందికి కంటి సమస్యలు నిర్ధారణ అయినట్లు ఆయన వెల్లడించారు. కంటి సమస్యలు నిర్ధారణ వారికి బోధనలోని లయన్స్ క్లబ్ కు సిఫార్సు చేసినట్టు ఆప్తమాలజిస్ట్ డాక్టర్ అజయ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రేమాల, పల్లె దవఖాన డాక్టర్ స్నేహిత, కంటి ఆసుపత్రి సిబ్బంది సురేష్, విద్యార్థులు మహతి, అంకిత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి బాలరాజ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి...



(**చట్టం కామారెడ్డి ప్రతినిధి**)కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం కుప్రియాల్ గ్రామంలో చాకలి బాలరాజ్ తండ్రి మల్లయ్య అనారోగ్య కారణంతో మరణించడం జరిగింది. పై విషయం తెలుసుకున్న పడిగెల రాజేశ్వర్ రావు బాలరాజు కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కలాలి సాయ గౌడ్ మాజీ ఎంపీపీ హన్మోల్ల రాజయ్య, లింగం,చాకలి రాజయ్య, ధర్మారావుపేట సురేష్ తదితరులు ఉన్నారు.

# నాళేశ్వర్ గ్రామంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



**చట్టం, నవీపేట్:** నవీపేట్ మండలం నాలేశ్వర్ గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరుచుకుని గురువారం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి జానపద కళాకారుడు, కవి అష్టం గంగాధర్ కళాబృందం ప్రేక్షకులకు,భక్తులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన సాంస్కృతిక కార్యక్రమాలు మధ్యాహ్నం వరకు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో అష్టం గంగాధర్ కళాబృందం తనదైన శైలితో కొత్త, పాత పాటలతో, కడపుఉబ్బ నవ్వించి హాస్య సన్నివేశాలతో ప్రేక్షకులకు మనోరంమింప చేశారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మగ్గని హనుమాండ్లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ సంవత్సరం కూడా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అష్టం గంగాధర్ కళాబృందం ఎంతగానో ఆకట్టుకున్నారని ఈ కాలంలో ఒక నిమిషం వీడియోని స్క్రోల్ చేస్తున్న సందర్భంలో తన కళా మాయాజాలంలో 6:30 గంటలు ప్రజలను అబ్బురపరచడం జరిగిందని అన్నారు. అనంతరం ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ దృగసరీన్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ సర్వసాధారణం....

- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**చట్టం మెదక్ ప్రతినిధి :** జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఏవీఎస్ గా విధులు నిర్వహించిన కిషోర్ బాబు శుక్రవారం (ఈరోజు )పదవి విరమణ పొందారు. జిల్లా కలెక్టర్ కిషోర్ బాబుని శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగికి సహజమని గత 29 సంవత్సరాలుగా క్రమశిక్షణ, అంకితభావంతో సేవ చేసిన కిషోర్ బాబు గొప్ప వ్యక్తి అని కొనియాడారు.విధి నిర్వహణలో అందరి మన్ననలు పొందడంతో పాటు , ఉత్తమ సేవలు అందించారని తెలిపారు. సాధారణ ఉద్యోగ జీవితం నుండి మొదలై తన ప్రయాణం లో ఏవీఎస్ గా పదవి విరమణ పొందడం తన క్రమశిక్షణకు, పట్టుదలకు నిదర్శనం అని తెలిపారు. రానున్న రోజుల్లో అష్టైశ్వర్యాలు ఆరోగ్యంతో ఉండాలని తెలిపారు. డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు మాట్లాడుతూ కిషోర్ బాబు అంటేనే క్రమశిక్షణ అని, ఎవరిని నొప్పించకుండా తన పనులు తాను చేసుకుంటూ ఉద్యోగ బాధ్యత నిర్వహించాలని గుర్తు చేశారు. 29 సంవత్సరాలు ఉద్యోగ జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ఉన్నత స్థాయిలో పదవి విరమణ పొందడం తమ శాఖకి చాలా గొప్ప విషయం అన్నారు. జీవితంలో కిషోర్ బాబు మరింతగా ఉన్నతంగా స్థిరపడాలని కోరారు.కార్యక్రమంలో కిషోర్ బాబు కుటుంబ సభ్యులు, మిత్రులు శర్మ, ఏపీఆర్ఓ బాబురావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

## చదువుతోపాటు సోషల్ రెస్పాన్సిబిలిటీ నేర్పించండి

- టీవీ ఫోన్లతో ఏకాగ్రత లోపిస్తుంది
- ఉమెన్ పోలీస్ స్టేషన్ సిఐ శివచంద్ర




**చట్టం, వికారాబాద్ ప్రతినిధి :** విద్యార్థులకు చదువుతో వికారాబాద్ పట్టణ కేంద్రంలోని పెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉమెన్ పోలీస్ స్టేషన్ సీఐ శివచంద్ర మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతోపాటు సమాజంపై సాంఘిక బాధ్యత కలిగుండేలా తయారుచేయాలని తెలిపారు. ప్రస్తుత తరుణంలో పిల్లలకు ప్రతి విషయం టీవీ ఫోన్లు ఐపాడ్లు ఇచ్చి నేర్పించడంతో పిల్లలకు ఏకాగ్రత లోపిస్తుందని అన్నారు. ప్రతి విషయము తెలుసుకోవాలన్న సాంఘిక మాధ్యమాలపై ఆధారపడవలసి వస్తుందని గుర్తుంచుకునే కెపాసిటీ తగ్గుతుంది అన్నారు. పిల్లలకు ఓపికగా ప్రతి విషయాన్ని వినడం నేర్పించాలని దీంతో ఏకాగ్రత పెరిగి ప్రతి విషయంపై నాలెడ్జ్ నిర్మాణం అవుతుందని అన్నారు. మహాభారత రచనలో వ్యాస మహర్షి చెప్పిన విషయాన్ని సరైన రీతిలో వినటంతో వినాయకుడు అంత పొద్దికగా మహాభారత రచన చేశాడని అన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులు ఉదయం సరైన సమయానికి లేపే అలవాటు నేర్పాలని దాంతోనే సరైన క్రమశిక్షణ అలవాటు పడుతుందని అన్నారు. విద్యార్థులకు మంచి ఆహారం అందించడం కూడా మంచి ఆరోగ్యానికి ఏకాగ్రతకు సహకరిస్తుందని దాంతో మెరుగైన విద్యార్థులను తయారు చేయవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి ప్రధాన ఉపాధ్యాయురాలు ఉషారాణి మాట్లాడారు. వార్షికోత్సవంలో ప్రతి తరగతిలోని విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్స్ రెన్స్ సౌకర్యం కల్పించాలి



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** మార్పల్లి మండల పరిధి లోని సిరిపురం గ్రామంలో భావనా నిర్మాణ రంగా కార్మికుల జిల్లా సమావేశం మాసయ్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మాణ రంగా కార్మికులకు రావలసిన ప్రమాద బీమా ప్రసూతి డబ్బులు పెంచి ఇవ్వాలి. ఆన్లైన్ లో వస్తున్న ఇబ్బందులను ప్రభుత్వం సరిచెయ్యాలి. iD కార్డు కు ఏజ్ లిమిట్ 55నుండి 60కి పెంచాలి ప్రతి మండల కేంద్రంలో లేబర్ (ALO)ఆఫీస్ లు ఏర్పాట్లు చెయ్యాలి. లేబర్ అధికారులు గ్రామాల్లో పట్టణాల్లో నిరంతరం పర్యటనలు చేసి, పనిప్రదేశంలో ఉన్న కార్మికులతో మీటింగులు పెట్టి,ఐడి కార్డులు ఇవ్వాలి యూనియన్ జాయింట్ మీటింగ్ లు జరుపాలి. నూతన దరఖాస్తులు చేసుకునే వారికి పంచాయతీ సెక్రటరీ సంతకాలు పనిప్రదేశంలో ఫోటో కావాలి అనడం సరికాదు దీని వెంటనే రద్దుచేయాలని యూనియన్ డిమాండ్. లేబర్ ఆఫీసులో పెండింగ్ లో ఉన్న లబ్ధిదారులకు రావలసిన డబ్బులు వెంటనే ఇవ్వాలని, ప్రభుత్వానికి కోరుతున్నాము. లేనిచో జిల్లా కార్యాలయం ఎదుట ఆందోళనలు చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో తెలంగాణ భవన నిర్మాణ ఇతర రంగాల కార్మికుల యూనియన్ సీఐటీయూ జిల్లా నాయకులు కార్యకర్తలు పద్మ రావు k.బాబు, N.బాబు, m బాబు, వెంకటయ్య n బాబు, n బాలు, j.శ్రీనివాస్, n నవీన్, రాజు, గోపాల్ సంజీవ్, n.శివ్వయ, లాలు, మధు, k.బాబు ప్రశాంత్, ప్రభూ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త జైకా ఫుడ్ కోర్ట్ రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్




**చట్టం రామగుండం కమిషనరేట్:** యూత్ కాంగ్రెస్ నాయకులు నజీం కి మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు నజీమ్ కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ.... యూత్ కాంగ్రెస్ నజీం గతంలో కూడా జైహో మండి రెస్టారెంట్ నడుపుతూ 10 మందికి ఉపాధి కల్పించారు. గోదావరిఖని రాజేష్ టాకీస్ పక్కన జైకా ఫుడ్ కోర్ట్ రెస్టారెంట్ కొత్తగా ప్రారంభించడం జరిగింది ఈ రెస్టారెంట్ లో 10 నుండి 15 మందికి ఉపాధినిస్తూ వారి కుటుంబానికి అండగా నిలుస్తున్న యూత్ కాంగ్రెస్ నజీం కి,మైనార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నజీం కి హృదయపూర్వక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలుపుతూ,అదేవిధంగా అనేక చోట్ల యువకులకు బిజినెస్ లో ప్రోత్సహిస్తూ ముందుకు నడిపే ప్రయత్నంలో భాగంగా వెళుతూ అండగా నిలబడుతున్న నజీం కి ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## హత్యా కేసులో నిందితులకు జీవిత ఖైదు : ఎస్పీ నారాయణ రెడ్డి



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** 22.04.2018 సంవత్సరంలో ధారూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యా నేరం లోని ఏ1, ఏ3, ఏ4 మరియు ఏ6 నిందితులకు జీవిత ఖైదు మరియు ఒక్కొకరికి చొప్పున 1000 రూపాయల జరిమానా, నేరస్థులు ఒకవేళ 1000 రూపాయల జరిమానా కట్టకపోతే 4 నెలల సాధారణ జైలు శిక్ష విదిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ & సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి ఈ రోజు తీర్పు ఇవ్వడం జరిగింది అని జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి తెలిపారు. అట్టి కేసుకు సంబందించిన వివరాలు క్రింది విదంగా ఉన్నాయి. తేది : 22.04.2018 రోజున ఉదయం అందజా 09.00 గంటలకు పెండ్యాల యాదమ్మ (ఫిర్యాదురాలు) భర్త పెండ్యాల శ్రీనివాస్ (మృతుడు) తన స్వంత గ్రామం మైలారం లో పొలం పనులు చూసుకొని వస్తానని తనకు తెలిసిన హరిదాస్ పల్లి గ్రామానికి చెందిన వినోద్ కుమార్ అనే వ్యక్తిని వెంట తీసుకొని వెళ్ళినాడు. పొలం పనులు చూసుకొని తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో ఉదయం 11.30 గంటలకు మైలారం గ్రామానికి చెందిన 7 మంది పాత కక్షలు మరియు రాజకీయ కక్షలు మనస్సులో పెట్టుకొని వేట కొడవలి,కర్రలతో వెంబడించి దాడి చేయగా పెండ్యాల శ్రీనివాస్ (మృతుడు)తలకు , మెడకు,చెవికి బలమైన గాయాలతో మృతి చెందాడు అని పెండ్యాల శ్రీనివాస్ (మృతుడు) ని కొడుతుండగా వినోద్ కుమార్ అక్కడి నుండి పారిపోయి పెండ్యాల యాదమ్మ (ఫిర్యాదురాలు) కు సమాచారం అందించినాడు అని ఫిర్యాదురాగ అప్పటి ధారూరు ఎస్హెచ్ఓ డి.రాజు, ఏఎస్ఐ కేసు నమోదు చేయగా ఐఓ అప్పటి ధారూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జే.ఉపేందర్, అప్పటి వికారాబాద్ డిఎస్పి శిరిష రాఘవేందర్ గార్లు ఇన్వెస్టిగేషన్ చేసి గౌరవ కోర్ట్ నందు అప్పటి వికారాబాద్ డిఎస్పి శిరీష రాఘవేందర్ గారు ఛార్జ్ షీట్ ను సమర్పించగా వాదోపవాదనలు విన్న గౌరవ డిస్ట్రిక్ట్ & సెషన్స్ జడ్జి శ్రీ డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి ఈ రోజు నిందితులు ఏ1)మదులపల్లి దాసు, ఏ3)మదులపల్లి ప్రశాంత్ కుమార్ , ఏ4)మదులపల్లి అరుణ్ కుమార్ మరియు ఏ6)మదులపల్లి భాస్కర్ లకు జీవిత ఖైదు మరియు ఒక్కొకరికి 1000 రూపాయల జరిమానా, నేరస్థులు ఒకవేళ 1000 రూపాయల జరిమానా కట్టకపోతే 4 నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడే విధంగా స్పెషల్ పీపీ పి.సమరసింహ రెడ్డి, ఇన్వెస్టిగేషన్ అధికారులు అప్పటి వికారాబాద్ DSP శిరీష రాఘవేందర్, ధారూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జే.ఉపేందర్, అప్పటి ధారూర్ ఎస్హెచ్ఓ ఏఎస్ఐ రాజు, ఇట్టి కేసు బ్రీఫింగ్ ఆఫీసర్లు అప్పటి ధారూరు ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ప్రస్తుత ధారూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.రఘురాములు, ప్రస్తుత ధారూర్ ఎస్హెచ్ఓ అనిత, సిడిఓలు షబ్బీర్ పాషా, J.శంకర్, లైజనింగ్ ఆఫీసర్ బి.వీరన్న లు పనిచేయడం జరిగింది. ఇట్టి అధికారులకు జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి అభినందించారు.

## నూతన రోడ్ నిర్మాణం ను పర్యవేక్షించినకన్నూరి సతీష్



**చట్టం రామగుండం కమిషనరేట్:** రామగుండం 20వ డివిజన్ శివాజీ నగర్ లొ సాయిబాబా టెంపుల్ దారిలో నూతన రోడ్ నిర్మాణం ను పర్యవేక్షించిన తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్. ఈ సందర్భంగా కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ...ఎంతో కాలంగా స్థానిక ప్రజలు, భక్తులు ఎదురుచూస్తున్న రైల్వే స్టేషన్ ఏరియా రామగుండం శివాజీ నగర్ సాయిబాబా మందిరం దారిలో నూతన రోడ్డు నిర్మాణం జరుగుతున్నందుకు ఆనందంగా ఉంది. ఈ రోడ్ నిర్మాణంకు సహకరిస్తున్న స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కి, కమిషనర్ అరుణశ్రీ కి, మున్సిపల్ ఇంజనీర్లకు ప్రత్యేక ధన్యవాదాలు. నాణ్యతతో కూడిన నిర్మాణం చేపట్టాలని గుత్తేదారుని కోరడం జరిగిందని అన్నారు.

## ఈరోజు మంచి స్థానంలో ఉన్నామంటే గురువిద్య ఎంతో గొప్పది

- ముధోల్ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్
- కౌటాలో నారాయణరెడ్డి పదవి విరమణ మహోత్సవం



**చట్టం, బాసర :** ఈరోజు మంచి స్థానంలో ఉన్నామంటే గురువిద్య ఎంతో గొప్పదని ముదురు నియోజకవర్గ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ అన్నారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా బాసర మండలం కౌట ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన నారాయణరెడ్డి 10 విరమణ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొంటూ అనంతం అనంతరం వారు మాట్లాడుతూ... అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయగీత ఆలాపన నిర్వహించి పదవి విరమణ శుభ సందర్భంగా ముఖ్య అతిథులకు నారాయణరెడ్డి మెమొంటూ శాలువాతో సత్కరించి అనంతరం ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు పేద నిరుపేద స్థానం నుండి తీర్చిదిద్దిన ఘనత నారాయణరెడ్డి తమ ఉపాధ్యాయ వృత్తిలో ఎందరినో మంచి స్థానంలో తీర్చిదిద్ది ఇప్పుడు అమెరికా ఆస్ట్రేలియా దేశాల్లో మంచి స్థానాల్లో ఉన్నారని అంత గురువిద్య మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్యదేవోభవ గురువు లేని విద్య గుడ్డి విద్య అన్నారు మధ్యలో హాస్టల్ గంగాధర్ ఆలరించిన ఆటపాటలు ఎంతో ఆహుతులకు ఆకట్టుకున్నాయి ఉదాహరణకు వారి చరిత్ర స్థానిక ఎమ్మెల్యే వివరించడం ఉపాధ్యాయుడు నారాయణరెడ్డి తమ మనస్ఫూర్తిగా చిరునవ్వుతో నవ్వుతూ నా శిష్యుడు అని ఎమ్మెల్యేకు వివరించారు. వాస్తవానికి ఒక కళాకారుడిగా అష్ట గంగాధర్ ఎంతో మంచి పాటలు పాడి 18 దేశాలు భారత దేశంలో అన్ని రాష్ట్రాలు తిరిగి నేపథ్య జానపద కవి గాయకుడిగా ఎదిగిన వారు నారాయణరెడ్డి శిష్యుడుగా ఎంత గర్వకారణం అంటే వారిని ఉదాహరణ తీసుకుంటే ఇప్పటివరకు వారి శిష్యులు చాలామంది గొప్ప గొప్ప స్థానాల్లో ఉన్నారని గర్వంగా చెప్పుకున్న 10 విరమణలో భాగంగా కొందరు ఉపాధ్యాయులు ఇప్పటికే పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ నేపథ్యంలో అనంతరం ఎమ్మెల్యే రామారావు పటేల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి పలువురికి నారాయణరెడ్డి దంపతులు శాలువా పూలమాల మేమంటూ ఘనంగా సత్కరించారు అనంతరం నారాయణరెడ్డి మాట్లాడుతూ.. 1989 లో ఉపాధ్యాయునిగా నియమకమై ఉమ్మడి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదిలాబాద్ జిల్లా బ్రహ్మంగారు రాష్ట్ర ఓని కౌటా కిరుగుల్ కె సుదీర్ఘంగా 27 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిరీత్యా పనిచేసి ఎవరికైనా ఇబ్బంది కలిగిన వారికి నా మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. అంటూ కంటతడి పెడుతూ అందరిని చిరునవ్వుతో అలరించి ఉపాధ్యాయుడు నారాయణరెడ్డి ఈరోజు మేము వదులుకోవడం చాలా నిరోత్సంగా ఉండమని కొందరు ఉపాధ్యాయులు తమ తమ సంభాషణలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు నరేందర్ బాబు మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, బాసర, బైంసా, ముధోల్, విద్యార్థి గారి మైసజీ రమణా రెడ్డి, పిఆర్టియు మండల అధ్యక్షులు బాసర శ్రీనివాస్, టి ఎస్ టి యు అధ్యక్షులు రవీందర్, ఉపాధ్యాయులు బాబురావు, మాజీ సర్పంచ్, ఉపాధ్యాయులు బలగం రామ్మోహన్, ప్రవీణ్ కుమార్, కొక్కుల గంగాధర్, వివిధ జిల్లా మండలాల నుండి వచ్చిన స్నేహపూర్వక శ్రేయోభిలాషి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు కుటుంబ సభ్యులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగిరెడ్డిపల్లి గ్రామ ప్రజల అరణ్య నిర్వహణ వినిపించుకోరా

- ఆర్ అండ్ ఆర్ ప్రాజెక్టు రాక నిరుద్యోగులు వీధుల పాలవుతున్నారు
- 18 సంవత్సరాల స్టూడెంట్స్ కూలీలుగా మారి కుటుంబాన్ని పోషించుకుంటున్నారు
- అధికారుల నిర్లక్ష్యం మిస్సింగ్ వల్ల సగం మందికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లేదు



**చట్టం రామగుండం కమిషనరేట్:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సింగిరెడ్డి పల్లి సింగరేణి గనులకు సిరులను ఇచ్చి ఆస్తులను ఇచ్చిన సింగిరెడ్డిపల్లి గ్రామం. ఇది పూర్తిగా సింగరేణి సంస్థలోనే ఆదర్శ గనిగా నిలిచిన 11 ఇంక్లైన్. ఓసి పి టు విస్తరణ లో ఈ పల్లె భూములన్ని కోల్పోయాయి చివరికి ఊరు కూడా కోల్పోయింది. అనేక సంవత్సరాల నుండి తరతరాలుగా ఇండ్లలో ఈ భూముల్లో సింగరేణి విస్తీర్ణ పుణ్యమా అంటూ ఊరుకొకరు, పల్లెకొకరు, పట్టణానికి ఒకరు గడపగడపకు జీవన కొరకు వలసబోయినరు. ఇందులో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లో అధికారులు తమ చేతివాటం తో ఒక్కసారి పనులు చేసి అందుబాటులో ఉన్నవారికి అన్ని రాశారు, లేని వారిని పక్కకు పెట్టారు. ఆ లేనివారికి ఇంతవరకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ డబ్బులు ముట్ట లేదంటూ ప్యాకేజీ వల్ల నష్టపోయిన యువతీ యువకులు గ్రామ పెద్దలు తెలుగు వార్త, చట్టం తో గోడు వెలిబుచ్చుకున్నారు.ఎన్ని మార్లు మండల కార్యాలయం మంథని రెవెన్యూ కార్యాలయం పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి వేసారి పోయామంటూ 18 సంవత్సరాల వయసు పూర్తి చేసుకున్న యువతీ యువకులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చివరికి ఉండడానికి ఇల్లు లేక ఉన్న ఇంటికి నీటి సదుపాయం లేక అలమటిస్తూ తినడానికి తిండి లేక చదువుకోవలసిన మేము కూలీలుగా మారి కూలి పని చేసుకుంటూ కుటుంబాలను పోషించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఈ పరిస్థితిని ఎన్ని మార్లు అధికారులకు జిల్లా కలెక్టర్కు ప్రజావాణి ద్వారా విన్నవించుకున్న మమ్మల్ని ఎవరు పట్టించుకోలేదు అంటూ తమ గోడును వెల్లబుచ్చారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మా సమస్య పట్ల స్పందించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ని రాని వారికి తక్షణమే ప్యాకేజీ డబ్బులు ఇప్పించి మా కుటుంబాలను ఆదుకొని మాకు జీవన భృతి కల్పించాలని మేము కూడా సమాజంలో చదువుకొని మంచి ఉద్యోగాలు చేసుకునే పరిస్థితి కల్పించాలని సింగిరెడ్డిపల్లిలోని నిరుద్యోగ యువతీ యువకులు మొరపెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు ఆలకించి న్యాయం చేస్తే,వీరంతా కూడా చెడు అలవాట్లకు బానిస అయ్యే పరిస్థితులు ఉండవు అంటూ ఈ ప్రాంత ప్రజలు మేధావులు అభిప్రాయ పడుతున్నారు.

## జర్నలిస్టులకు ప్రమాద బీమా కలిపించడం సంతోషకరం : కలెక్టర్ సత్యప్రసాద్



**చట్టం కోరుట్ల :** జర్నలిస్తులపై దాడులకు సంబందించిన కమిటీని పునరుద్దరించాలి అని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బుదుమజ్జి సత్యప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నారగోని పురుషోత్తం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో యూనియన్ అందజేస్తున్న ఉచిత ప్రమాద బీమా పత్రాలను సభ్యులకు ఈరోజు కలెక్టర్ సత్యప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ.. జర్నలిస్టులకు టి. ఎస్. జే. యు ఇస్తున్నటువంటి 5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా ఇవ్వడం సంతోషకరమణి అన్నారు. విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. టి. ఎస్. జే.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ... జర్నలిస్టులకు గల సమస్యలను, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అవునూరి సంపత్, కోరుట్ల నియోజకవర్గ కమిటీ గౌరవ అధ్యక్షులు దీకొండ మురళి, అధ్యక్షులు జోరిగే శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పఠాన్ ఫిరోస్ ఖాన్, కోశాధికారి ఓంకారి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కోయాల్కర్ నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ దివాకర్, మీడియా ఇంచార్జి నన్నపురాజ్ రవిరాజ్, ఈసి మెంబర్లు పందిత్ రాజేందర్, సయ్యద్ ఫిరోస్, గట్ల శ్రీనివాస్, దూది గణేష్, సభ్యులు మద్దెనపల్లి నగేష్, బెజ్జారపు శ్రీకాంత్, దగ్గుల అశోక్, బెజ్జారపు శ్రీనివాస్, చొక్కాల రవీందర్, సుద్దాల హరీష్, వెంకటరమణ, గుండవేణి రమేష్ తదితరులు ఉన్నారు.

## పింక్ డైరీలు, క్యాలెండర్ల ఆవిష్కరణ




**చట్టం నిజాంసాగర్ :** నిజాంసాగర్ మండల కేంద్రంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దుర్గారెడ్డి ఆధ్వర్యంలో పింక్ డైరీలు ,క్యాలెండర్లను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని గ్రామాల బిఆర్ఎస్ నాయకులకు పింక్ డైరీలు,క్యాలెండర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పట్లోళ్ల దుర్గారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మనోహర్,రమేష్ గౌడ్,గైని విఠల్,మేకల విజయ్,బేగరి రాజు,హైమద్ హుస్సేన్, యాటకారి నారాయణ,గుమస్తా శ్రీనివాస్, బబ్బార్ సింగ్,బాబు సేట్,తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల సేవలకు అభినందనలు



**చట్టం,రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** మహా శివరాత్రి పండగను పురస్కరించుకుని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నందు గత మూడు రోజులుగా పోలీసులు భక్తులకు ఎనలేని సేవలు అందించారని భక్తులు కొనియాడారు. రాజన్న భక్తులకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు పకడ్బందీ చర్యలు చేపట్టినందుకు సంబంధిత అధికారులకు ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మరియు వేములవాడ టెంపుల్ ఈవో వినోద్ రెడ్డి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఏ ఎస్ పి శేషాద్రి నీ రెడ్డి మరియు పట్టణ సీఐ వీరప్రసాద్ మరియు పోలీస్ శాఖ మరియు విద్యుత్ శాఖ మరియు వివిధ శాఖలు ప్రజాప్రతినిధులు వేములవాడ రాజన్న ఆశీస్సులు ఉండాలని కోరారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు...

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..




**చట్టం మెదక్ ప్రతినిధి :** జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ నిర్వహించడానికి అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ *ఇంటర్మీడియట్ పరీక్షల ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో 163 BNSS సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు అందుబాటులో ఉండాలని, ఆశా వర్కర్లను నియమించాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. అలాగే ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవం

- 250 ప్రాజెక్టులను ప్రదర్శించిన విద్యార్థులు
- విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు అందజేసిన మున్సిపల్ కమిషనర్



**చట్టం న్యూస్ మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా తూప్రాన్ శ్రీ చైతన్య స్కూల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవం సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు 250 ప్రాజెక్టులను ప్రదర్శించి నైపుణ్యత చాటారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు, శిల్డులను మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి చేతుల మీదుగా బహుకరించారు. అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారు అభినందించి ముమ్మందు మరింత రెట్టింపు ఉత్సాహంతో ప్రావీణ్యత సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి ఏజీఎం రమణరావు, అర్.ఐ చక్రీ, జోనల్ అకడమిక్ కోఆర్డినేటర్ రవి, డీన్ అశోక్, సి ఇన్చార్జి రాజేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గజ్జి నర్సింహ్మ యాదవ్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ నైట్ టోర్నమెంట్



**చట్టం, హయత్ నగర్:** గత రెండు రోజులుగా హయత్ నగర్ లోని ఎస్వీఎస్ గార్డెన్స్ లోని ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న దివంగత గజ్జి యాదయ్యరాజమ్మ యాదవ్ స్మారక బ్యాడ్మింటన్ నైట్ టోర్నమెంట్ గురువారం రాత్రి ఘనంగా ముగిసింది. గజ్జి నర్సింహ్మ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బ్యాడ్మింటన్ నైట్ టోర్నమెంట్లో రాష్ట్ర వ్యాప్తంగా అనేక జట్లు పాల్గొన్నాయి. చివరి రోజయిన గురువారం ఆటల్లో గెలుపొందిన విజేతలకు గజ్జి నరసింహ యాదవ్ చేతుల మీదుగా లక్ష రూపాయల నగదు పారితోషికంతో పాటు ట్రోఫీలను అందజేశారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఒక మంచి కార్యక్రమానికి గజ్జి నరసింహ యాదవ్ శ్రీకారం చుట్టి గజ్జి యాదయ్య, రాజమ్మ యాదవ్ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గజ్జి బాలు యాదవ్, సునీల్ గౌడ్, మల్కాపురం బాబు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జోర్కా రాము ముదిరాజ్, మురళి గౌడ్, సుధాకర్ రెడ్డి, కౌశిక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాల పట్టణాన్ని అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి లక్ష్యం

- పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్



**చట్టం / పరకాల ;**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అదేశాల మేరకు పలు వార్డులలో(1,2,3)లలో పరకాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడా శ్రీనివాస్ అధ్యక్షతన ఎరుపాటు చేసిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశం లో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడరు ముఖ్య అతిథిగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి భిక్షపతి ,ఎఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన,మరియు ఎస్ సి వర్గీకరణ తో పాటు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఒంటెరు రామ్మూర్తి, 1,2,3 వార్డుల మాజీ కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, ,కుంకుమేశ్వర ఆలయ కమిటి చైర్మన్ కొలుగురి రాజేశ్వరరావు, పరకాల పట్టణ కాంగ్రేస్ పార్టీ సమన్వయ కమిటి సభ్యులు సోదా రామకృష్ణ, పావుశెట్టి వెంకన్న,బండి సదానందం, ఎం డి రంజాన్ అలీ,నల్లెళ్ల అనిల్ కుమార్,దుబాసి వెంకటస్వామి,పసుల రమేష్,చిన్నల గొనాద్,బుర్ర రాజమొగిలి, బండి సదానందం గౌడ్ నల్లెల అనిల్, Dr మడికొండ శీను పాలకుర్తి శ్రీనివాస్ వార్డ్ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**సివి రామన్ జీవితం ఆదర్శం :వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్**



**చట్టం బాసర :** రాజీవ్ గాంధీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన విశ్వవిద్యాలయం బాసర ఆర్జీయూకేటీలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా జరిగింది. అకడమిక్ విభాగం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్ ప్రసంగించారు. వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ సివి రామన్ జీవితం ఆదర్శవంతమైనదని తెలుపారు. 2025 జాతీయ సైన్స్ దినోత్సవం థీమ్ "విక్షిత్ భారత్ కోసం సైన్స్ & ఇన్నోవేషన్‌లో ప్రపంచ నాయకత్వం కోసం భారతీయ యువతకు సాధికారత కల్పించడం" అనే విషయంపై సంవత్సరం మొత్తం వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. మన దైనందిన జీవితంలో సైన్స్, టెక్నాలజీ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు, అధ్యాపకులలో శాస్త్రీయ అవగాహనతో కూడిన విద్యను ప్రోత్సహించడానికి విశ్వవిద్యాలయం చేస్తున్న ప్రయత్నాలలో ఈ కార్యక్రమం ఒక భాగమని తెలిపారు. విద్యార్థులు శాస్త్రీయతను సాంకేతికతను జోడిస్తూ పరిశోధన ఆవిష్కరణలతో ఉపాధి అవకాశాలు పొందేందుకు కృషి చేయాలని ప్రోత్సహించారు. "శాస్త్రీయ జ్ఞానం, ఆవిష్కరణల సాధన మన దేశ అభివృద్ధికి చాలా ముఖ్యమైనదని అన్నారు. "భవిష్యత్ శాస్త్రవేత్తలుగా, నాయకులుగా సమాజానికి తోడ్పడటమే కాకుండా సమాజంపై సానుకూల ప్రభావం చూపడం మనందరి బాధ్యతని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి ప్రొఫెసర్ ఇ. మురళీ దర్శన్, ఏవో శ్రీ రణధీర్ సాగి, అసోసియేట్ డీన్ డాక్టర్ విటల్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ మహేష్, హెచ్ ఓ డి లు డాక్టర్ దేవరాజు, డాక్టర్ సాయి కృష్ణ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో భారీ అగ్నిప్రమాదం.. ముగ్గురు సజీవ దహనం



**చట్టం మణికొండ ఫిబ్రవరి 28:** హైదరాబాద్‌లోని మణికొండలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. విద్యుత్ షాక్‌తో ఓ ఇంట్లో మంటలు చెలరేగడంతో ముగ్గురు అగ్నికి ఆహుతయ్యారు.వివరాల్లోకి వెళ్తే.. నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని పుప్పాలగూడ పాషా కాలనీలో ఓ అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న కిరాణా షాప్‌లో విద్యుత్ షాక్‌తో మంటలు చెలరేగాయి. షాపులో చెలరేగిన మంటలు కాస్త పక్కనే ఉన్న కారుకు వ్యాపించాయి. దీంతో కారులోని సిలిండర్ పేలి మొదటి అంతస్తు దాకా మంటలు ఎగిసిపడ్డాయి. ఈ క్రమంలోనే మొదటి అంతస్తులోని ఫ్లాట్‌లో ఉన్న రెండు సిలిండర్లకు మంటలు అంటుకుని పేలాయి. దీంతో అదే ఇంట్లో ఉన్న జమీలా ఖాతూన్ (70), తహనా ఖాతూన్ (38), సిజ్రా ఖాతూన్ (07) మంటల్లో చిక్కుకుని.. అక్కడే సజీవ దహనమయ్యారు. అదే ఇంట్లో ఉన్న మరో 8 మంది మంటలకు భయపడి రెండో అంతస్తుకు కేకలు వేస్తూ పరుగులు తీశారు. ఇది చూసిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని భారీ ఎత్తున ఎగిసిపడుతున్న మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. కాగా, మంటలు ఎగిసిపడుతున్న సమయంలో ప్రాణాలు కాపాడుకునేందుకు యూనిస్ ఖాన్ అనే వ్యక్తి మొదటి అంతస్తు నుంచి కిందకు దూకాడు. దీంతో అతని కాలు విరిగిపోయింది. ఘటనాస్థలికి చేరుకున్న నార్సింగి పోలీసులు మృతదేహాలను, గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు.

# ట్రినిటీ మోడల్ పాఠశాల విద్యార్థుల శాస్త్రీయ ప్రదర్శన విజయవంతం..



**చట్టం,శంషాబాద్;**జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్కూడ ట్రినిటీ మోడల్ హై స్కూల్ విద్యార్థులు శాస్త్రీయ ప్రదర్శనను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ సృజనాత్మకతను,పరిశోధనాత్మక ఆలోచనలను ప్రదర్శిస్తూ వివిధ విభాగాల్లో ప్రాజెక్టులను రూపొందించారు.విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు ఆవిష్కరణాత్మకంగా ఉండటమే కాకుండా, ప్రాయోగిక విజ్ఞానాన్ని ఉద్బోధించేలా ఉండటం విశేషం. ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ,నూతన ఇంధన వనరులు, రోబోటిక్స్,ఆరోగ్య సంరక్షణ వంటి రంగాలలో విద్యార్థుల పరిశోధనలు విశేష ప్రశంసలు అందుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ట్రినిటీ మోడల్ హై స్కూల్ విద్యా సంస్థలు ఎల్లప్పుడూ శాస్త్రీయ ఆలోచనలను ప్రోత్సహిస్తూ,యువతలో పరిశోధనాత్మకతను పెంపొందించేందుకు కృషి చేస్తున్నాయని తెలిపారు. ప్రిన్సిపల్ మాలతి గౌడ్, కరస్పాండెంట్ చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ, “ఈ శాస్త్రీయ ప్రదర్శన విద్యార్థులకు విజ్ఞానాన్ని ఉపయోగించే సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు, భవిష్యత్తులో శాస్త్ర, సాంకేతిక రంగాలలో అత్యున్నత స్థాయికి చేరుకునే ప్రేరణనిస్తుందని” అన్నారు.ఈ ప్రదర్శన విజయవంతం కావడంలో పాల్గొన్న విద్యార్థులు,టీచర్లు,తల్లిదండ్రులు,మరియు నిర్వాహక బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ డి మొండన్న 22వ వర్ధంతి

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు
- వ్యతిరేకంగా పోరాడినప్పడే మొండన్నకు నిజమైన నివాళి
- కామ్రేడ్ మొండన్న 22వ వర్ధంతి సభలో ఐ. కృష్ణ ఐ ఎఫ్ టి యు. రాష్ట్ర అధ్యక్షులు



**చట్టం రామగుండం కమిషనరేట్:** గోదావరిఖని గాంధీ నగర్ లోని ఐ ఎఫ్ టీ యు కార్యాలయం లో గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టీ యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ డి మొండన్న 22వ. వర్ధంతి ని పురస్కరించుకొని. ఐ ఎఫ్ టీ యు ఆధ్వర్యంలో మొండన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ.... కామ్రేడ్. మొండన్న ఎన్ని నిర్బంధాలు వచ్చిన అక్రమ కేసులు బనాయించిన నిత్యనిర్బంధంలో ఒక సింగరేణి కార్మికుడిగా పనిచేస్తూ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎదిగి బాయి దొరల జలుమకు వ్యతిరేకంగా సింగరేణిలో కొనసాగుతున్న వెట్టి చాకిరి కి వ్యతిరేకంగా కార్మికులను ఐక్యం చేసి అనేక పోరాటాలు చేసి సమస్యలను పరిష్కరించిన ఘనత మొండన్నకు దక్కిందన్నారు. సింగరేణిలో ప్రధానంగా కరెంటు,మంచినీటి సమస్య గుడిసెల సమస్యల పై యాజమాన్యం తో కొట్లాడి కార్మికుల పక్షాన నిలబడ్డాడనీ నిరంతరం కార్మిక వర్గ ప్రయోజనాల కోసం ఎనలేని కృషి సాగించాడన్నారు. నేడు కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఫాసిస్ట్ విధానాలతో పాలన కొనసాగుతుందని. కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా తీసుకొచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసి కార్మిక హక్కులను బడా పెట్టుబడి దారులకు తాకట్టు పెట్టారని రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ సర్కారు కార్మికులను ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాల కు వ్యతిరేకంగా బలమైన కార్మిక ఉద్యమాలను నిర్మించినప్పుడే మొండన్న కు నిజమైన నివాళులు అన్నారు. ఈ వర్ధంతి సభలో సీ పీ ఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ. నరేష్,బి.అశోక్, ఐ. రాజేశం, ఐ ఎఫ్ టీ యు నాయకులు ఈ రాజేందర్, పిఎన్. భూషణం, ఎం. కొమరయ్య, ఎడ్ల. రవికుమార్, ఎస్. ప్రసాద్, సదయ్య, ఎనగంటి లడ్డు, గాండ్ల. సమ్మయ్య,ఐ సాంబయ్య, కే మల్లేశం, ప్రవీణ్, దుర్గం పోచన్న, ఎస్ లలిత, కే వెంకటమ్మ, రాజేశ్వరి, అన్వేష్, సంపత్. తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ (జి) పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ

- ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల



చట్టం,;ఈ రోజు ఉదయం జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల నర్సాపూర్ (జి) పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ల పరిసరాలను పరిశీలించారు. అక్కడి పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను ఎస్.ఐ లు ఎస్పీ కి వివరించారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ల కు చేరుకున్న జిల్లా ఎస్పీ అక్కడి అధికారులకు పలు సూచనలు చేస్తూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజలకు కలిగించాలని పోలీస్ స్టేషన్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాలు, సిబ్బంది పని తీరును పరిశీలించడం తో పాటు పెండింగ్లో తీవ్రమైన నేరాల సి.డి ఫైల్స్, స్థిరాస్థి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై రికార్డులను తనిఖీ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిధిలో కల నేర ప్రవృత్తి కల వారిని ప్రతి రోజు తనిఖీ చేయాలని, అలాగే ఆస్తి నేరాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలని, పోలీస్ స్టేషన్ల పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలని సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించాలని కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. అలాగే ప్రజలు వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియామాలు పాటించాలని తాగి వాహనాలు నడపవద్దని అన్నారు. అలాగే బ్లూ కోట్స్, పెట్రోల్ కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని మరియు డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్ , నిర్మల్ గ్రామీణ సీఐ కృష్ణ, నర్సాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సాయి కిరణ్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి
- కలెక్టరేట్ లో పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై
- అధికారులతో సమన్వయ సమావేశం



**చట్టం /హనుమకొండ;**మార్చి 21 నుండి ప్రారంభమవుతున్న పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లను చేస్తున్నట్లు హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ,ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో మొత్తం 12010 మంది విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షలు రాయనున్నారని అన్నారు. ఇందుకుగాను 67 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మార్చి 21 నుండి ఏప్రిల్ 4 తేదీ వరకూ ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకూ పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షల నిర్వహణకు 67మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 67మంది డిపార్ట్మెంట్ అధికారులు, 67 మంది సిట్టింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్లు, ఇతర అధికారులను నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో 6339 మంది బాలురు, 5671 మంది బాలికలు మొత్తం 12010 విద్యార్థినీ,విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని విభాగాల శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు, ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చేస్తున్న నిర్వహణ ఏర్పాట్లను వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, డీ ఎల్పీఓ గంగాభవాని, పోస్టల్ అధికారి పాపాజీ, ఆర్టీసీ ఆర్ఎం ధరమ్ సింగ్, ఏటీవో అన్వర్ హుస్సేన్, విద్యుత్ శాఖ అధికారి గంగారెడ్డి, ఎంవిఐ వేణుగోపాల్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కుస్తీ పోటీలో పాల్గొన్న మల్ల యోధులు



**చట్టం న్యూస్ నస్రుల్లాబాద్ :** శివరాత్రి సందర్భంగా రెండు రోజులు జాతర ముగిసిన తర్వాత శుక్రవారం రోజు కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలం సంఘం గ్రామంలో శివాలయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం నుండి కుస్తీ పోటీలో ప్రారంభించిన గ్రామస్తులు గ్రామ పెద్దలు ఈ కుస్తీ పోటీలకు గ్రామ పరిసర ప్రాంతాల నుండి కాకుండా కర్ణాటక మహారాష్ట్ర నుండి మల్ల యోధులు పాల్గొన్నారు, విజేతలకు నగదు అందించిన గ్రామస్తులు మొదటి కుస్తీ నుండి చివరి కుస్తీ వరకు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని ఆసక్తికరంగా ఎదురుచూశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాజీ ఎంపీపీ పాల్త్యా విఠల్ , ఆలయ కమిటీ చైర్మన్ హిరు సింగ్ , మాజీ ఎంపీపీ కిషన్ జెడ్పిటిసి కిషన్ నాయక్ ,గ్రామ పెద్ద కాపు కిషన్ మాజీ సర్పంచ్ సాయిలు, గ్రామ నాయక్, గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు, చివరి కుస్తీ విజేతగా నిలిచింనా,2000 రూపాయలు, అంకోల్ మాజీ సర్పంచ్ సాయిలు, చెందిన మల్లయోధుడు అందించారు.

# భగ భగ మంటూ భానుడి ప్రతాపం...

- ఉదయం దాటితే చాలు జనాలు ఉక్కిరి బిక్కిరి...



**చట్టం కొల్చారం :**ఫిబ్రవరిలోనే వేసవిని తలపించేల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండ తీవ్రత క్రమంగా పెరుగుతూ వస్తుంది సగటు ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలకు పైగానే నమోదవుతున్న పరిస్థితులు ఉన్నాయి. 11 దాటితే చాలు ప్రజలు ఇబ్బంది పడిపోతున్నారు. మధ్యాహ్నం సమయంలో ఎండ తీవ్రత మరి ఎక్కువగా ఉంటుంది. అప్పుడే ఎండాకాలం మొదలైందా అన్నట్టుగా పరిస్థితి కనిపిస్తుంది. రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో.

# విఠలేశ్వర మందిరానికి సిసి రోడ్డు మంజూరు చేయిస్తా

- "మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు పటేల్



**చట్టం, భైంసా :**భైంసా మండలం లోని మాగం గ్రామ విఠలేశ్వర మందిరాన్ని పార్టీ రోడ్ మందిరానికి సిసి రోడ్డు కొరకు పార్టీ రోడ్ రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో మందిరం వరకు సిసి రోడ్ కొరకు నిధులు మంజూరు చేయాలని విఠలేశ్వర కమిటీ సభ్యులు భైంసాలోని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్ ను తెలియపరిచారు కమిటీ సభ్యులకు విన్నపం మేరకు సానుకూలంగా స్పందించి నారాయణ రావు పటేల్ ప్రభుత్వా దృష్టికి తీసుకెళ్లిగా స్పందించిన పటేల్ ఖచ్చితముగా నిధులు మంజూరు చెపిస్త అని కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# రెంజర్ల పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు



**చట్టం, ముప్కాల్ :** రెంజర్ల పాఠశాలలో శుక్రవారం సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా సర్.సి.వి. రామన్ ఫోటోకు పూలమాలవేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ మాట్లాడుతూ సైన్స్ ఆదిమానవుడి నుండి నేడుఆధునిక మానవుడి వరకు ఎంతగానో అభివృద్ధి చెందిందని విద్యార్థులకు వివరించారు. సర్ సివి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ ఫలితాలు గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన వివిధ సైన్స్ ఎగ్జిబిట్స్ మోడల్స్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రౌతు కొమురయ్య నియామకం



**చట్టం :శంకరపట్నం :** కరీంనగర్, తెలంగాణ ఆల్ ఇండియా బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శంకరపట్నం మండలం వంకాయ గూడెం గ్రామానికి చెందిన రౌతు కొమురయ్య, ఆర్.ఎం.పి ని ఈ పదవికి ఎంపిక చేశారు. ఈ నియామకాన్ని ఆల్ ఇండియా బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసేట్టి కుమార్, మరియు గౌరవ అధ్యక్షులు పాశం యాదగిరి లు ప్రకటించారు. కీ.శే. జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, కొమరం భీమ్ మరియు అబ్దుల్ కలాం ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలోని బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీలకు కొమురయ్య సేవ చేస్తారని కాసేట్టి కుమార్ విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించినందుకు సంఘం పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. తన శక్తివంచన లేకుండా ప్రజలకు సేవ చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కలిగించాలి




**చట్టం :శంకరపట్నం:**శంకరపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని, పాఠశాలలోని సైన్స్ విభాగం ఉపాధ్యాయులు రాజు, వనజ, సతీష్ కుమార్, శివశంకర్, మధూకర్, ల ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులు ప్రత్యక్షంగా పాల్గొనగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వి సరిత మాట్లాడుతూ, విద్యార్థులకు సైన్స్ రంగోలి, క్విజ్, పోటీలను ఏర్పాటు చేసి, విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కలిగించారు. విద్యార్థులకు శాస్త్రవేత్తల పట్ల, వారి జీవిత చరిత్ర పట్ల, సైన్స్ లో నూతన ఆవిష్కరణల పట్ల, అవగాహన కలిగి ఉండాలని, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రభాకర్, మహేందర్ రమణారెడ్డి, సంపత్, కనక లక్ష్మి, ఎస్ రజిత, ఆర్ రజిత, జ్యోతి, స్వప్న, రాధా, సంధ్య రజని, ఫర్హీన గార్లతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారని ప్రిన్సిపాల్ సరిత తెలిపారు.

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించండి

▸ వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులతో సీఎస్

**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల రిజిస్ట్రేషన్ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు ఎస్పీలతో సిఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, జిల్లాలలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. పరీక్ష విధులు నిర్వహించే అధికారులందరికీ శిక్షణ కల్పించాలన్నారు. జిల్లాల వారీగా ఇంటర్మీడియట్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థుల సంఖ్య, పరీక్షా కేంద్రాల సంఖ్య, పరీక్షల నిర్వహణలో పాల్గొనబోయే సిబ్బంది, తదితర వివరాలను కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలను అత్యవసర మందులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. పరీక్షల ప్రక్రియ పూర్తయింతవరకు అన్ని సందర్భాలలో పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని అన్ని జిల్లాల ఎస్పీలను సిఎస్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలోని జిరాక్స్ దుకాణాలను మూసివేసి, 144 సెక్షన్ ను అమలు పరచాలన్నారు. అలాగే ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం నూతన నిర్ణయాలు తీసుకుందన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల రిజిస్ట్రేషన్ రుసుములో 25 శాతం రాయితీని కల్పించినట్లు తెలిపారు. మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ గడువు ముగుస్తుంది తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులతో సమీక్షిస్తూ, జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో కలుపుకొని 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాల్లో 6571 మంది ప్రథమ సంవత్సర, 6562 మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులు మొత్తం కలిపి 13133 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు. మార్చి 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల రిజిస్ట్రేషన్ల అంశంపై కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్ఆర్ఎస్ (లే అవుట్ల క్రమబద్ధీకరణ) దరఖాస్తుదారులంతా క్రమబద్ధీకరణకు రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల రిజిస్ట్రేషన్ రుసుములో 25 శాతం రాయితీ కల్పించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులంతా రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించాలని తెలిపారు. మార్చి 31 వ తేదీతో లే అవుట్ల దరఖాస్తుల రుసుము చెల్లించే గడువు ముగుస్తుందన్నారు. గడువు ముగిసిన తర్వాత మళ్ళీ రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం ఉండదని, కావున దరఖాస్తుదారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన రుసుములు చెల్లించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఎస్పి జానకి షర్మిళ, అదనపు ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పరుశురాం, డిఈఓ పి. రామారావు, డిపిఓ శ్రీనివాస్, డి ఎం ఆర్టిసి ప్రతిమారెడ్డి, డిఎంహెచ్ఓ రాజేందర్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, జాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు సరిపడా యూరియా సరఫరా చేసిన ప్రభుత్వానికి అభినందనలు

**చట్టం కోరుట్ల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేస్తున్నందుకు రైతులు చాలా ఆనందంగా ఉన్నారని పైడిమడుగు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరిపెల్లి జనార్ధన్ అన్నారు నియోజకవర్గంలోని పైడిమడుగు సహకర సంఘం ద్వారా గతంలో 501 టన్నుల యూరియా సరఫరా జరిగేదని ఇప్పుడు 11 నెలల కాలానికి గాను 450 టన్నుల యూరియాసరఫరా చేయడం జరిగిందని ఇంకా రానున్న రోజుల్లో యూరియా కూడా సరఫరా జరుగుతుందని అన్నారు కొందరు ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని కానీ నిన్న విమర్శించిన రైతులే ఒక్కొక్కరు మూడెకరాల రైతు 39 బస్తాల ఏరియా తీసుకెళ్లారని అలాగే నాలుగు ఎకరాల రైతు 29 బస్తాల తీసుకెళ్లారని ఒక ఎకరానికి మొక్కజొన్నకు మూడు బస్తాల వాడాలి వరి రెండు బస్తాలు యూరియా మాత్రమే రైతులు వినియోగిస్తారని ఎక్కువ మొత్తంలో యూరియా తీసుకొని మళ్ళీ ప్రభుత్వాన్ని విమర్శించడం ఇకనైనా ప్రతిపక్షాలు మానుకోవాలని మరిపెల్లి జనార్ధన్ సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు అసిరెడ్డి రాజేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్మోహన్, ఎదండి మోహన్ రెడ్డి, నరాల రాజశేఖర్, చిలువేరి సతీష్ తదితరులు ఉన్నారు.



## మేరు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా డీలర్స్ డే

▸ రోగులకు పండ్లు పంపిణీ చేసిన మేరు సంఘం సభ్యులు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని శ్రీ శంకర దాసమయ్య మేరు సంక్షేమ సంఘంలో ఫిబ్రవరి 28 రోజు టేలర్స్ డే సందర్భంగా శ్రీ శంకర దాసమయ్య మేరు కుల దైవానికి పూజా కార్యక్రమం నిర్వహించిన మేరు సంక్షేమ సంఘ సభ్యులు అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేసిన శ్రీ శంకర దాసమయ్య సంక్షేమ సంఘ సభ్యులు ఘనంగా టేలర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రామగిరి గణేష్, కార్యవర్గం గౌరవ సలహా దారులు రామగిరి సత్తయ్య, పెద్ది రమేష్, సంఘ కిషోర్, సంఘ మహేష్, సంఘ రవీందర్, సంఘ హరీష్, గట్ల అరుణ్, గట్ల సత్యనారాయణ, సంఘ శ్రీనివాస్, రామగిరి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు మావోయిస్టుల లొంగుబాటు..




(**చట్టం కామారెడ్డి ప్రతినిధి**) కామారెడ్డి జిల్లాలో మావోయిస్టులు పోలీసులకు లొంగిపోయారు.మావోయిస్టు సిద్ధాంతాలు నచ్చకపోవడంతో ఇద్దరు మావోలు తమ ఎదుట లొంగిపోయారని జిల్లా ఎస్పీ సింధూశర్మ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. పోలీస్ శాఖ ప్రజల పట్ల చూపిస్తున్న ఆదరణను చూసి సీపీఐ మావోయిస్ట్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న ఇద్దరు మావోయిస్టులు లొంగిపోయారన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చెర్ల గ్రామానికి చెందిన గుర్రాల విజయ్ కుమార్ అలియాస్ ఆకాష్, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఉట్టపల్లి గ్రామానికి చెందిన సోడి బాలకృష్ణ లొంగిపోయారని తెలిపారు. సీపీఐ మావోయిస్టు పార్టీ పతనం అంచున ఉందని, ఛత్తీస్ఘడ్లో జరుగుతున్న ఘటనలు చూసి పార్టీలో కొనసాగడం సరికాదని లొంగిపోయారని వివరించారు. ఛత్తీస్ఘడ్లో చాలామంది మావోయిస్టులు, మిలీషియా సభ్యులు, సానుభూతి పరులు పార్టీని వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని వీరిద్వారా తెలిసిందన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి , సి సి ఎస్ సి ఐ శ్రీనివాస్ లు ఉన్నారు.

## వైద్య శిబిరాన్ని విజయవంతం చేయండి

**చట్టం, బాసర:** బిగ్ టీవీ ఆధ్వర్యంలో రెండోసారి గ్రామ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కౌట గ్రామంలో ఫ్రీ మెడికల్ క్యాంప్మార్చి 2 తేదీన బిగ్ టీవీ(BIG TV) ఆధ్వర్యంలో నిర్వహించబోయే మెడికల్ క్యాంపును గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేస్తున్నాం.ఇట్టి కార్యక్రమానికి గ్రామంలోని ప్రజా ప్రతినిధులు అధికారులు యువతి, యువకులు, మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ మరియు ప్రైవేటు వైద్యులు హాజరుకానున్నారు. అనారోగ్య సమస్యలపై గ్రామ ప్రజలకు అవగాహనతో పాటు వైద్యుల చేత మందులను ఉచితంగా అందజేయనున్నారు. మండలంలోని కౌట గ్రామంలో బిగ్ టీవీ ఆధ్వర్యంలో ఫ్రీ మెడికల్ క్యాంప్ కు అందరూ ఆహ్వానితులే .. ఈ నెంబర్కు 9133344449 సంప్రదించాలని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.




## రంజాన్ మాసంలో మౌలిక వసతులు కల్పించాలి

▸ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ముస్లిం సోదరులు ఉపవాసం ఉండే సమయాల్లో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రంజాన్ మాసంలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు, ముస్లిం మత పెద్దలతో ఎస్పీ జానకి షర్మిల తో కలిసి ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 2 నుంచి రంజాన్ మాసం ఉపవాసాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మసీదుల దగ్గర నిరంతరం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలని,మసీదుల పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలి సూచించార. ప్రార్థనా సమయాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, ప్రార్థనా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు దుకాణ సముదాయాలను అదనపు సమయాల్లో తెరిచి ఉండే విధంగా అనుమతించడం జరుగుతుందన్నారు. ముస్లింల సహాయార్థం టోల్ ఫ్రీ నంబరును ఏర్పాటు చేస్తామని తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లింలకు ఏవైనా సమస్యలు ఎదురైతే అధికారులు త్వరితగతిన స్పందించి, వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. రంజాన్ పండుగనాడు అన్ని ఈద్గాలలో ప్రార్థనలు చేసుకునేందుకు వీలుగా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈద్గాలలో త్రాగునీరు, షామియానాలు, ఇతర ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. ఈద్గా పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని, అన్ని మతాల పండుగలను సహోదర భావంతో జరుపుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, రంజాన్ మాసంలో ముస్లింలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మసీదుల వద్ద ప్రార్థనా సమయాల్లో ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా దుకాణాలను అదనపు సమయాల్లో తెరిచి ఉంచేందుకు అనుమతులు ఇస్తామన్నారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అదనపు ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, జాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్, ముస్లిం మత పెద్దలు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలు నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు..




▸ పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలి.. జిల్లా కలెక్టర్...

(**చట్టం కామారెడ్డి ప్రతినిధి**) పదవ తరగతి వార్షిక పరీక్షలు మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్‌సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు డిపార్టుమెంటు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 1230 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 54 కేంద్రాల్లో 12,579 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.పరీక్ష హాలులోకి విద్యార్థులను నిశిత పరిశీలన చేసి పంపించాలని తెలిపారు. పరీక్ష హాలులోకి ఎలక్ట్రానిక్ గూడ్స్, గడియారాలు అనుమతించడం జరుగదని తెలిపారు. బయటి వ్యక్తులను ఎవరిని కూడా పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని తెలిపారు. పరీక్ష ప్రశ్న పత్రాలను పోలీసు స్టేషన్ నుండి సరఫరా చేయడం జరుగుతుందని, కేంద్రాల్లో సూపరింటెండెంట్ గదిలో ఏర్పాటు చేసిన సిసి టివి ముందు ప్రశ్న పత్రాలను ఓపెన్ చేయాలని తెలిపారు. పరీక్షల నిర్వహణ అనంతరం ఏ రోజుకారోజు జవాబు పత్రాలను పోస్టాఫీసుకు పంపించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారి రాజు, పరీక్షల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం యువకుడు మృతి...

(చట్టం న్యూస్ సదాశివపేట ) రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన గురువారం సదాశివపేటలో చోటుచేసుకుంది. నారాయణ ఖేడ్ నియోజకవర్గం తోర్నల్ గ్రామానికి చెందిన సాయి(18) తన కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. ఉదయం 11 గంటల ప్రాంతంలో స్కూటీ మీద వెళుతుండగా వాటర్ ట్యాంకర్ ఢీకొట్టడంతో అతడికి తీవ్రగాయాలయ్యాయి.. క్షతగాత్రుని సంగారెడ్డి లోని గోకుల్ ఆసుపత్రి కి తీసుకెళ్ళేలోపే మృతి చెందినట్లు సదాశివపేట సీఐ మహేష్ గౌడ్ తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.అదే విధంగా మైనర్లకు ద్విచక్ర వాహనాలు తల్లిదండ్రులు, ఇతరులు ఎవరైనా ఇస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## శివపార్వతుల విగ్రహ దాత రాజ్యం మంజుల బిక్షపతి యాదవ్

▸ కృతజ్ఞతలు తెలిపిన గూడూరు గ్రామస్తులు



**చట్టం శివ్వంపేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన పురాతన శివాలయాన్ని ఇటీవల అందరి సహకారంతో వివిధ రకాల హంగులతో పునర్ నిర్మించడం జరిగింది. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా గూడూరు గ్రామంలోని శివాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అదే గ్రామానికి చెందిన దైవ సంకల్పం గల వ్యక్తి, ప్రముఖ వ్యాపారవేత్త రాజ్యం మంజుల బిక్షపతి యాదవ్, గ్రామస్తుల కోరిక మేరకు అడిగిన వెంటనే కాదనకుండా విలువైన శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను బిక్షపతి యాదవ్ శివాలయానికి బహుకరించారు. శివరాత్రి రోజు శివపార్వతుల కళ్యాణోత్సవం కూడా గూడు గ్రామంలో వైభవంగా జరిగింది. శివపార్వతుల విగ్రహాల దాతగా నిలిచిన రాజ్యం మంజుల బిక్షపతి యాదవ్,కు రాష్ట్ర హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు కొత్తపేట యాద గౌడ్, గడ్డమీద కృష్ణ గౌడ్, గ్రామస్తులు, మంజుల బిక్షపతి యాదవ్ కు, ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. శివ పార్వతుల విగ్రహాలను తాను శివాలయానికి అందజేయడం అదృష్టంగా భావిస్తున్నానని రాజ్యం మంజుల బిక్షపతి యాదవ్ అన్నారు.

## వేములవాడ ఘనంగా ప్రపంచ టైలర్స్ దినోత్సవం

▸ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్న టైలర్స్ అసోసియేషన్ సభ్యులు




**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ప్రపంచ టైలర్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున వేములవాడ పట్టణంలోని లేడీస్ టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా సంబరలు జరుపుకున్నారు, అనంతరం ఒకరికి ఒకరు స్వీట్స్ తినిపించుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్ సింగర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ టైలర్స్ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని టైలర్స్ అసోసియేషన్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే టైలర్స్ వారికీ ఈ మధ్యకాలంలో రెడీమేడ్ దుస్తుల వలన చాలామంది వృత్తిని కొనసాగించలేకపోతున్నారని అలాగే పలు షాపింగ్ మాల్స్ యజమాన్యం కూడా కొందరితోని కుమ్మక్కై టైలరింగ్ వారికి అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వేములవాడలో టైలర్స్ కుట్టుకునే వారు చాలా బీదవారుగా ఉన్నారని వారికి రాబోయే రోజులలో ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్స్ ఇప్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వాసం భూమేష్, క్యాషర్ ఖాజా నహిముద్దీన్ (పాషా ) ప్రధాన కార్యదర్శి కోడం సురేష్, ఉపాధ్యక్షురాలు గుడుసెల ఆశ, సంయుక్త కార్యదర్శి అన్నే సంగీత, సహాయ కార్యదర్శి నాగుల సురేష్, ప్రచార కార్యదర్శి శ్రీపతి సతీష్, కార్యవర్గ సభ్యులు గణేష్, మోహన్, భాగ్యశ్రీ, మధుమిత, లహరి, వేముల వజ్రమ్మ తోపాటు యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుని పరామర్శించిన డిపిఆర్ఓ

**చట్టం న్యూస్ జహీరాబాద్:** తెలంగాణ సాంస్కృతిక సారథి సంగారెడ్డి జిల్లా కళాకారుడైన కొమ్ముల శేఖర్ గౌడ్ అనారోగ్యం తో సంగారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని సారథి జిల్లా టీమ్ లీడర్ అయిదాల సునీల్ ద్వారా తెలుసుకుని వెంటనే పరామర్శించారు. శేఖర్ గౌడ్ అనారోగ్యానికి గల కారణాలను కుటుంబ సభ్యులతో మాట్లాడి తెలుసుకున్నారు. కళాకారులు విది నిర్వహణలో జాగ్రత్తగా ప్రయాణాలు చెయ్యాలని, తమ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఆరోగ్య పరిస్థితులను బట్టి ప్రభుత్వం ద్వారా కల్పించాల్సిన సహాయసహకారాలు అందిస్తామని, అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. పరామర్శించినవారిలో డిపిఆర్ఓ తో పాటు తెలంగాణ సాంస్కృతిక సారథి సంక్షేమ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అయిదాల సునీల్ ఉన్నారు.




## గురుకుల పాఠశాలలో కలెక్టర్ రాత్రి బస...



(**చట్టం కామారెడ్డి ప్రతినిధి**) భిక్కనూరు మండలంలోని సిద్ధరామేశ్వర నగర్ గురుకుల పాఠశాలలో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం రాత్రి బస చేశారు. విద్యార్థులకు భోజన వసతి సదుపాయాలు, విద్య బోధన, రోజువారి దినచర్య, మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టడీ అవర్స్ లో ఉన్న విద్యార్థుల తరగతి గదికి కలెక్టర్ వారితో భేటీ అయి 10వ తరగతి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. కిచెన్ రూమ్, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన వంట సరుకులను నాణ్యత పరిమాణాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేసి విద్యార్థులతో పాఠశాల గదిలో నిద్రించారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి ఉపాధ్యాయులు ఉన్నారు

## వీరన్న గుట్టలో కొలువు తీరనున్న వీరభద్ర స్వామి

**చట్టం రెంజల్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రెండవ రోజు ఆనవాయితి ప్రకారము వీరభద్రస్వామి వీరన్న గుట్ట ఆలయంలో కొలువు తీరుతారని భక్తుల నమ్మకం. శుక్రవారం రెంజల్ జంగం నాగనాథ్ ఇంటి నుండి విగ్రహమూర్తులను ఊరేగింపుగా ప్రారంభమైన వీరభద్రస్వామి వేదమంత్రాల, భాజా భజంత్రుల నడుమ వీరన్న గుట్ట ఆలయానికి చేరుకుంటారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం వీరభద్ర స్వామి ఆలయానికి వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు తీర్చుకుంటారు. రథం ను ఊరేగింపుగా తీసుకు వెళ్లి వీరభద్ర స్వామి ఆధీనంలో ఉంచుతారు. అదే రోజు జాతరను ఘనంగా నిర్వహిస్తారు. కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం గా ప్రసిద్ధి చెందిన వీరభద్ర స్వామి ఆశీస్సులతో సంపంగి శ్రీనివాస్ అన్నప్రసాద కార్యక్రమము నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర కమిటీ సభ్యులు మరియు ఎత్తిరి సాయిలు, రాజనర్సు, మధుకర్, రవి, గురవయ్య, వెంకటేష్, భక్తులు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వెల్లుట్ల సంతోష్ కుమార్...



(**చట్టం కామారెడ్డి ప్రతినిధి**)ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామానికి చెందిన చీకుల సైదులు తండ్రి చీకుల నర్సింలు గురువారం రోజున అనారోగ్యంతో స్వర్గస్థులు అయిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ సైదులు కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబానికి మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చీకుల నర్సింలు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు.బాదలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు.ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు యామ రాజయ్య,నాయకులు ఒట్లం భూమయ్య, నర్వ శంకర్, ఒట్లం ప్రకాష్ తదితరులున్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

## ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభించిన జుక్కల్ ఎమ్మెల్యే



**చట్టం బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలో మిషన్ కల్లాలి చౌరస్తా లో ది హోటల్ వారధి ఫ్యామిలీ రెస్టారెంట్ జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్పల్లి గంగాధర్, డెలికేట్ విట్టల్ రెడ్డి, నౌషా నాయక్, మాజీ జెడ్పిటిసి నాగనాథ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిని అశోక్, కలీం, యోగేష్, తుకారం, హనుమంతరావు దేశాయ్, గోపనపల్లి రిటైర్డ్ టీచర్ గంగారం, శంకర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని కాలువగడ్డ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలనందు జాతీయ సైన్స్ దినోత్సవమును పురస్కరించుకొని విద్యార్థులు విద్యార్థులు సైన్స్ పరికరాలు, చిత్రాలు ప్రయోగాలు ముగ్గులతో సైన్స్ చిత్రాలను పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొని సైన్స్ వాతావరణాన్ని ద్విగుణికృతం చేయడం సంతోషకరంగా అనిపించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడ్డగట్ల శ్రీనివాస్, మోహన్ ప్రసాద్, కృష్ణమోహన్, జయలక్ష్మి, బి కిషన్, భాను, సైఫోద్దీన్, శ్రీనివాస మూర్తి, కృష్ణమాచారి, శాస్త్రి,యూసుఫ్, రమేష్, జాముని, లత, ప్రవీణా, శంకరయ్య, శేఖర్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బగలాముఖీ శక్తిపీఠంలో అమావాస్య మహామంత్ర హావనము

- **వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి మహాపూజలు**
- **అమ్మవారి సేవలో హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్.**



**చట్టం న్యూస్, శివ్వంపేట** అత్యంత శక్తిపీఠాలలో ఒకటైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో అమావాస్య పర్వదినం సందర్భంగా శుక్రవారం అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో శక్తిపీఠం ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ శర్మ, అఖిలేష్ పండిత్ చేతులమీదుగా బగలాముఖీ అమ్మవారికి మహాపూజలు నిర్వహించడం జరిగినది. బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి విశేషమైన పసుపుతో హరిద్రార్చన నిర్వహించి, రుద్రాయామల, శ్రీసూక్త, దేవి సూక్త, బగలా అష్టోత్తర నామార్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి, నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. అనంతరం బగలాముఖీ శక్తిపీఠం ప్రాంగణంలో అమ్మవారికి మహామంత్ర హావనము అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. అమావాస్య పర్వదినం కావడంతో ఉమ్మడి తెలుగురాష్ట్రాల నుండే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల నుండి అమ్మవారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అమ్మవారి మహమంత్ర హవనములో బగలాముఖీ ట్రస్టు సభ్యులు, హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, విగ్రహాదాతలు రమ, తిరుపతిరెడ్డి దంపతులు పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ట్రస్టు అధికార సభ్యులు సూర్యం కుమార్ గౌడ్ తో పాటు డాక్టర్ సంద్ర సుదర్శన్ దంపతులు, రాజీపేట కిషన్, కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతులను సత్కరించిన శ్రీకర సంస్థ



**చట్టం, ముధోల్ :** ఈ రోజు ఎడ్బిడ్ గ్రామానికి చెందిన దండిగ చిన్నయ్య. 5% బోజన్న రైతు పొలములో సాప చేసిన శ్రీకర్ సీడ్స్ కంపనికి చెందిన విలాస్ హైబ్రిడ్ మెకజొ పొలముల్ రైతు అవగహన సదస్సు కంపని వారి వె వద్దాం "ఏర్పాటు చేశారు. దీనికి చుట్టు పక్కల పది గుమల రైతులు పాల్గొన్నారు ఈ రిక్రం గురించి కంపని ఆఫీసర్ రిజినల్ మేనేజర్. అన్నం రమేష్. సేల్స్ ఆఫ్‌దీక్షనం రాజు. మాట్లాడుతూ మక్క సాంకు చేసిన రైతు. ఈ మక్కెరకం చెడు పురుగులను తట్టుకొని ఎకరానికి 4క నుండి 50 కృంటాల వరుక్కు దిపబడి వస్తుంది అశ్చరు ఈ కార్యక్రమంలో డిస్ట్రిభుదుర కనకదుర్తి ట్రేడర్స్ మరియు ద శంకర్ ఏటిలోకం! మల్లికార్జున్ మ్యాక్స్ యజమాన్యం ఎడ్బిడ్ గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు గురు ప్రసాద్ ఆధ్వర్యంలో రైతులను సత్కరించారు వివిధ గ్రామాల రైతులు పాల్గోన్నారు.

## తోపుడుబండ్ల వ్యాపారులు పద్ధతి మార్చుకోవాలి

- **సర్వ సమాజ్ సహకారంతో స్థలం కేటాయిస్తా**
- **తోపుడుబండ్ల వ్యాపారులతో ఎస్సై**




**చట్టం భీంగల్ :** భీంగల్ బస్టాండ్ లో తోపుడు బండ్ల మీద పండ్లు, కూరగాయలు విక్రయించే వ్యాపారులతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని సర్వసమాజ్ కమిటీ అధ్యక్షులు నీలం రవి అన్నారు. శుక్రవారం ఎస్సై మహేష్ తో కలిసి సర్వసమాజ్ కమిటీ హాల్ లో తోపుడు బండ్ల వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేశారు. బస్టాండ్ లో పండ్ల వ్యాపారులతో ట్రాఫిక్ ఇబ్బందులు వస్తున్నాయని వచ్చిన పిర్యాదుల మేరకు ప్రధాన వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్య ను వివరించారు. కొందరు పండ్లు విక్రయించే వారు మహిళలతో అసభ్యకరంగా వ్యవహరిస్తున్నట్టు దృష్టికి వచ్చిందని, అలాంటి వ్యాపారులు తీరు మార్చుకోవాలని సూచించారు. తోపుడు బండ్ల కొరకు సర్వసమాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక స్థలం ఏర్పాటు చేస్తామని సూచించారు. పండ్లు విక్రయించే తోపుడు బండ్ల ను ఒకే చోట ఉంచేందుకు ఏర్పాటు చేస్తామని, అందుకు వ్యాపారులు సైతం సహకరించాలని సూచించారు. రంజాన్ మాసం ఉన్నందున నెల రోజుల వరకు అవకాశం ఇవ్వాలని పండ్ల వ్యాపారులు కమిటీ ని కోరారు. వ్యాపారుల వినతి మేరకు నెల పాటు అవకాశం కల్పించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని కమిటీ సభ్యులు సూచించారు. నెల వరకు అవకాశం ఇచ్చినప్పటికి ట్రాఫిక్ అంతరాయం కల్పించకుండా వ్యాపారాలు చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు మోహన్, క్యాషియర్ కాపు కుమ్మరి హరీష్, రైటర్ పర్స నవీన్, కమిటీ సభ్యులు, పండ్ల వ్యాపారులు పాల్గొన్నారు.

# జిల్లాలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి..

- **ఉపాధి హామీలో కూలీల సంఖ్య పెంచాలి..**
- **జిల్లా కలెక్టర్..**



(**చట్టం కామారెడ్డి ప్రతినిధి** )ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. పనులు మంజూరై ప్రారంభించని వాటిని కన్వర్ట్ చేస్తూ సిసి రోడ్లు నిర్మించాలని ఆదేశించారు. శుక్రవారం అధికారులతో కలిసి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం, సమగ్ర కుటుంబ సర్వే, గ్రామీణ ప్రాంతాల్లో పన్నుల వసూళ్లు, ఎల్.ఆర్.ఎస్., త్రాగునీటి సౌకర్యాలు, ఇందిరమ్మ ఇండ్లు అంశాలపై ఎంపీడీఓ లు, తహసీల్దార్లు, ఎంపీఒలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని, కనీసం రోజుకి ప్రతీ గ్రామ పంచాయతీలో 50 మంది కూలీలు పనిచేసే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. ఇప్పటివరకు పనులు మంజూరై ప్రారంభించని వాటిని కన్వర్ట్ చేస్తూ సి సి రోడ్లు నిర్మించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. మంజూరైన పనులు ప్రారంభించి ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31 లోగా పనులు పూర్తి చేయని వాటిని కూడా కన్వర్ట్ చేసి సిసి రోడ్లు నిర్మించాలనీ సూచించారు.సమగ్ర కుటుంబ సర్వే ఈ రోజు వరకు వచ్చిన వాటిని ఆన్‌లైన్ లో పొందుపరచాలని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోగా పెండింగులోనున్న ఏరియార్స్, రెగ్యులర్ పన్నులు వసూలు చేయాలని తెలిపారు. ఎల్ఆర్ఎస్ కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చర్యలు చేపట్టాలని తెలిపారు.జిల్లాలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు.దినపత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు రిజాయిండర్ జారీ చేయాలని తెలిపారు. త్రాగునీటి సమస్యలు రాకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రైవేటు అద్దె బోరు బావులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్లను త్రాగునీటి సరఫరాకు అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకోవాలని తెలిపారు. ఓపెన్ బావుల్లో క్లోరినేషన్ చేయించాలని తెలిపారు. బోరుబావులు మరమ్మతులు చేయడానికి ఒక ఫిట్టర్ ను గ్రామ పంచాయతీ నిధులతో ఎంగేజ్ చేయాలని సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లో త్రాగునీటి సమస్యలు రాకుండా చూడాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు లబ్ధిదారుల జాబితాలను ఎంపీడీఓ లు పరిశీలించి పంపించాలని తెలిపారు. ప్రతీ మండలంలో డెమోయిన్స్ట్రేషన్ క్రింద ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, వాటిని త్వరగా నిర్మించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జడ్పీ సీఈవో చందర్, సీపీవో రాజారాం, మున్సిపల్ కమీషనర్ లు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీవో లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

- **మినీ స్టేడియంలో 2కే రన్ ర్యాలీ"**
- **ప్రారంభించిన అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**




**చట్టం నిర్మల్, ప్రతినిధి :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు 2 కే రన్ నిర్వహించారు. ఈ 2కే రన్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జెండా ఊపి ప్రారంభించారు. మహిళల్లో ఆర్థిక అక్షరాస్యత పెంపొందించే విధంగా అవగాహన కల్పించేలా నినాదాలు చేస్తూ ఈ 2కే రన్ ర్యాలీ ఎన్ టి ఆర్ స్టేడియం వరకు కొనసాగింది. అనంతరం స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 24 నుంచి 28 వరకు జిల్లాలో ఆర్బిఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం బ్యాంకుల ద్వారా మహిళలను అన్ని రంగాల్లో పరిపుష్టం చేయడమే అన్నారు. మహిళా సాధికారితకు బ్యాంకులు అనేక రకాలుగా చేయూతను అందిస్తున్నాయని తెలిపారు. ఆయా పథకాలకు, రుణాలకు అర్హులైన మహిళలందరూ వాటిని సద్వినియోగపరచుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. మహిళలకు సంబంధించి ఆర్థిక అంశాలతో ముడిపడి ఉన్న అన్ని రకాల పథకాలపై అధికారులు మహిళలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. స్వయం సంఘాలకు చేయూతనివ్వడానికి ఎన్నో రకాల పథకాలు ఉన్నాయని, మహిళా సాధికారిత సాధించడానికి ఈ పథకాలు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. మహిళలకు పొదుపు పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బ్యాంకుల సహకారంతో మహిళలు వాణిజ్య, వ్యాపార రంగాల్లో రాణించగలుగుతున్నారని తెలిపారు. వివిధ వర్గాల మహిళలు, ట్రాన్స్ జెండర్లు బ్యాంకు ఖాతాలు కలిగి ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, జెడ్పి సీఈవో గోవింద్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మెప్మా పీడీ సుభాష్, వెనుకబడిన తరగతుల అధికారి రాజేశ్వర్ గౌడ్, సిడిపిఓ నాగలక్ష్మి, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ అశోక్ కుమార్, ఎస్ హెచ్ జి ల మహిళలు, బ్యాంకర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## NSPL ఫైనల్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు

- **గ్రామ ప్రముఖుల చేతుల మీదుగా క్రీడా పరికరాల పంపిణీ**
- **యువత ప్రతిభను ప్రదర్శించడానికి క్రికెట్ టోర్నమెంట్ ఉత్తమ వేదిక**



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి :** నర్సప్పగూడ గ్రామంలో నిర్వహించిన NSPL క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఉత్సాహభరితంగా ముగిసింది. గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విజేత జట్టు చాంపియన్ ట్రోఫీని, రన్నరప్ జట్టు ప్రత్యేక పురస్కారాలను అందుకున్నాయి.

**ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు**

కోడిచర్ల శ్రీనివాసులు (అడ్వకేట్), కాట్న శేఖర్ (తాజా మాజీ డిప్యూటీ సర్పంచ్), నీరటి రవీందర్ (మాజీ డిప్యూటీ సర్పంచ్), మెండే కృష్ణ యాదవ్ (వెంకటేశ్వర మొబైల్ ఓనర్), కావలి నరసింహ టోర్నమెంట్‌కు ప్రోత్సాహకంగా నిలిచారు. యువతను క్రీడల వైపు ఆకర్షించేందుకు బ్యాట్స్, బాల్స్, టీ షర్ట్స్, ఇతర క్రీడా సామగ్రిని అందజేశారు.

**క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి మూలస్తంభం**

ఈ సందర్భంగా మెండే కృష్ణ యాదవ్ మాట్లాడుతూ... "క్రీడలు మన శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచే వేదిక. గ్రామస్థాయి నుంచి యువతకు ప్రోత్సాహం కల్పిస్తే, వారు జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎదుగుతారు" అని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా కార్యక్రమాలు చేపట్టేందుకు తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి టోర్నమెంట్లు కీలకమని, యువత తమ ప్రతిభను నిరూపించుకోవడానికి ఇదే సరైన వేదిక అని వారు పేర్కొన్నారు. గ్రామంలో క్రీడా ప్రోత్సాహానికి యువతను ముందుకు తేవడానికి కృషి చేయాలని గ్రామ పెద్దలు కోరారు.

## కమనీయంగా శ్రీశైల మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు..!



**చట్టం శ్రీశైలం, ఫిబ్రవరి 28:** శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. 11 రోజుల నవవాహ్నిక దీక్షతో నిత్యం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అలంకారాలు భక్తులను కనువిందు చేస్తున్నాయి.ఉత్సవాలలో భాగంగా 10వ రోజు శుక్రవారం ఉదయం చండీశ్వరస్వామికి షోడశోపచార క్రతువులు చేసిన అనంతరం ఈఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రుద్రహోమ పూర్ణాహుతి, కళశోద్వాసన, త్రిశూలస్నానం, మహదాశీర్వచన పూజాధికాలు జరిపించారు. ఆలయ పుష్కరిణిలో వైదిక శాస్త్రోక్త అవబృంద స్నానం చేయించిన తరువాత వసంతోత్సవాన్ని నిర్వహించారు.మహాశివరాత్రి రోజున స్వామి అమ్మవార్లకు కళ్యాణం జరిపిన తరువాత సంప్రదాయం ప్రకారం పార్వతీ దేవి అమ్మవారికి మెట్టెలు, నల్లపూసలు సమర్పించే నాగవల్లి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకున్నట్లు అర్చకులు చెప్పారు.నిత్య కళ్యాణ మండపంలో సదస్యం జరిగిన తరువాత ఉత్సవం మొదటి రోజు దేవతాహ్వానానికి ఆవిష్కరించిన ధ్వజపట అవరోహణ కార్యక్రమం ఆద్యంతం కన్నులపండుగగా జరిగింది.

## హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

- **స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులందరికీ నాణ్యమైన చదువుతో పాటు మెరుగైన వసతులను కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి నిర్మల్ పట్టణంలోని నటరాజ్ నగర్ ప్రభుత్వ వెనకబడిన కులాల బాలుర కళాశాల వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, విద్యార్థుల వసతి గృహాలు, వంటగది, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు, రీడింగ్ రూమ్ అదనపు కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహ నిర్వహణకు సంబంధించి అన్ని రకాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. విద్యార్థులందరికీ స్వయంగా భోజనాన్ని వడ్డించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి బాగోగులను తెలుసుకున్నారు. విద్యార్థులందరికీ అన్నిపూటల మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన వెంటనే ఉపాధ్యాయులకు తెలియజేయాలన్నారు. విద్యార్థుల చదువుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ, ఖచ్చితమైన సమయపాలన పాటిస్తూ చక్కగా చదువుకొని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన కులాల అధికారి వి. రాజేశ్వర్ గౌడ్, ఎస్ డబ్ల్యూఓ డి. లత, ఎస్ డబ్ల్యుఓ ఎన్. శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొరవడిన పర్యవేక్షణ... పెరుగుతున్న ప్రమాదాలు

- **పర్యవేక్షణే లేకుంటే భద్రత ఎలా సాధ్యం?**
- **తనిఖీలు కేవలం కాగితాల్లోనే... కార్యరూపం ఎప్పుడొస్తుంది?**
- **నిబంధనలు పాటించకపోతే భవిష్యత్ ప్రమాదమే.**
- **పర్యవేక్షణ కోతతో... ప్రమాదాలకు గ్రీన్‌సిగ్నల్.!**
- **విద్యార్థుల ప్రమాదాల నివారణకు అడ్డుకట్ట వేయాలని**
- **విద్యార్థి సంఘాలు ఆందోళన.**



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రుల ఆందోళన రోజురోజుకూ క్రమంగా పెరుగుతోంది. వాహనాల అనుమతులు, డ్రైవర్ల అర్హతలు, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ వంటి నియమాలను పాటించకపోవడం వల్ల చిన్నారుల ప్రాణాలు ప్రమాదంలోకి నెట్టి వేస్తున్నాయని తల్లి తండ్రులు విద్యార్థి సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

**విద్యార్థుల ఆటో ప్రమాదం... బాధ్యత ఎవరిది?**

వీర్లపల్లిలో ఇటీవల జరిగిన ఆటో ప్రమాదం తల్లిదండ్రులను గుబులు పెట్టింది. విద్యార్థులు గాయపడినప్పటికీ, పెద్ద ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు. కానీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిరోధించాల్సిన బాధ్యత ఎవరి మీద ఉందని ప్రశ్నిస్తున్నారు.

**విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలి**

పిల్లలను తరలించడానికి సురక్షితమైన వాహనాలనే ఉపయోగించాలనే అవగాహన తల్లిదండ్రులలో పెరగాలి.వాహనాల ఫిట్‌నెస్, డ్రైవర్ అనుభవం గురించి అడిగే ధైర్యం తల్లిదండ్రులకు రావాలి. పాఠశాల యాజమాన్యాల బాధ్యతగా వ్యవహరించాలని,ప్రతి బస్సు లేదా ఆటోకు నిర్దిష్ట అనుమతులు ఉండేలా చూసుకోవాలని,డ్రైవర్లకు లైసెన్స్ మాత్రమే కాదు, అవసరమైన అనుభవం, ట్రైనింగ్ ఉండాలని,విద్యార్థుల భద్రతకు ప్రత్యేక నిబంధనలు అమలు అయ్యేలా తల్లిదండ్రులు చూసుకోవాలని పలువురు రాజకీయ నాయకులు పేర్కొంటున్నారు.

**కొరవడిన అధికారుల పర్యవేక్షణ.**

వాహనాల తనిఖీలు మున్నాళ్ల ముచ్చటగానే మిగలకుండా క్రమం తప్పకుండా జరపాలి.అనుమతి లేని వాహనాలను తక్షణమే నిలిపివేసి, కఠిన చర్యలు తీసుకోవాలి.డ్రైవర్ల ప్రవర్తన, మద్యం సేవించడం లాంటి విషయాలపై పోలీసుల ప్రత్యేక దృష్టి అవసరం.

**ఇంత నిర్లక్ష్యం ఎందుకు?**

చాలా పాఠశాలలు తక్కువ ఖర్చులో ఎక్కువ లాభాలు పొందాలని మాత్రమే చూస్తున్నాయి. కానీ విద్యార్థుల భద్రతపై నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారు.అధికారులు తనిఖీలు చేపట్టినా, అవి పూర్తిగా అమలు కావడం లేదు.ప్రజలు తమ పిల్లల భద్రత గురించి మరింత చైతన్యం కలిగి, బాధ్యులపై ఒత్తిడి తెచ్చేలా వ్యవహరించాలి.

**మార్పు ఎప్పుడు?**

ప్రమాదం జరిగిన తర్వాత కఠినంగా మాట్లాడటం కాదు, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడమే నిజమైన పరిష్కారం. ఈ పరిస్థితిని మార్చాల్సింది తల్లిదండ్రులా? యాజమాన్యాలా? అధికారులా?— అంటే అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉంది.ఒక్కో ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే స్పందించే మన వ్యవస్థ మారాలి. విద్యార్థుల భద్రత కేవలం చర్చల్లోనే మిగలకుండా, ఆచరణలో మార్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. ప్రమాదాలను పూర్తిగా నివారించలేకపోయినా, కనీసం నియమాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలకు అడ్డుకట్ట వేయగలుగుతాం.పిల్లల భద్రత మన అందరి బాధ్యత! నిర్లక్ష్యానికి చోటు లేకుండా సమిష్టిగా కృషి చేయాలనీ పలువురు విశ్లేషకులు అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD, PRINTED AT INDUR OFFSET PRINTERS, OPP:CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD 503001, NIZAMABAD DISTRICT, TELANGANA STATE, PUBLISHED AT H. NO. 33486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD503001, NIZAMABAD DISTRICT, TELANGANA STATE. EDITOR: SIRIGADA PRASAD, RNI REGD NO: TELTEL/2010/32350, CELL: 9948884497, EMAIL: sirigadaprasad99@gmail.com